# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 02, మే 2025 | 16 పేజీలు




16లో...

## సీఎంఆర్ బకాయిలు త్వరగా చెల్లించాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



## మహిళల ఆర్థిక స్థిరత్వమే.. ప్రభుత్వ లక్ష్యం

పట్టణంలో 410 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త : మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం, ఇందిరా మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసిన 2.5 లక్షల విలువ గల మొబైల్ క్యాంటీన్, మ్యాచింగ్ సెంటర్ మంత్రి ప్రారంభించారు. పాత పాల కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలం పరిశీలించారు. మొబైల్ క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి అధికారులతో కలిసి టిఫిన్ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూమహిళలకు ఆదాయ మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం ద్వారా 10 మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని,



2 లో..



## కార్మికుల సంక్షేమానికి .. ప్రభుత్వం కృషి

ఘనంగా మేడే వేడుకలు..

మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.మేడే సందర్భంగా జిల్లా కేంద్రంలో పురపాలక సంఘం కార్యాలయం వద్ద గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి , తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ లు కలిసి పాల్గొన్నారు. అనంతం పురపాలక సంఘం కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లా డుతూ.. పట్టణం పరిశు భ్రంగా ఉందంటే పారిశుద్ధ్య కార్మికుల నిరంతర కృషి తోనే ఉంటుం దన్నారు. ఎవరు చేయనటువంటి పని కార్మికుల మురుగు కాల్వలు దిగి వాటిఅన్నిటిని పారిశుద్ధం చేస్తున్నారని, ప్రజల ఆరోగ్య

2 లో..

## కన్న కూతురే కష్టాలు పెట్టింది

ఎకరం భూమిని తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకుంది

కూతురు, మనవడు పెట్టే కష్టాలకు ఇంటి నుండి వెళ్లిపోయిన భూధవ్వ



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

బుధవ్వ భర్త గతంలోనే చనిపోవడంతో బుధవ్వ కూతురు వంద ఉండడంతో కూతురు మనవడు ఇబ్బందులు పెట్టడంతో ఆత్మహత్య చేసుకోవడానికి ఇంటి నుండి వెళ్లడంతో గ్రామస్తులు గమనించి అధికారులకు సమాచారం



2 లో..

## ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు తప్పక పాటించాలి

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు తప్పక పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణ

16లో...




## క్రీడలతో ఉల్లాసంగా దైనందిన జీవనం

**సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**

**ఉచిత వేసవి క్రీడా శిబిరం ప్రారంభం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



క్రీడలతో ఉల్లాసంగా దైనందిన జీవనం ఉంటుందని, అంతేగాకుండా క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం కలుగుతుందని!! సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్జీ 2 ఏరియా వారి ఆధ్వర్యంలో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఉచిత వేసవి క్రీడా శిబిరాన్ని జిఎం బి.వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల, పరిసర ప్రాంతాల్లో నివసించే పిల్లలకు వాలీబాల్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్‌లో 25 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రెటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్,!! అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్,!! స్పోర్ట్స్ అనారబుల్ సెక్రెటరీ, డివైపిఎం వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ పోశం, జనరల్ క్యాప్టన్ సంతోష్ తదితరులున్నారు.

## ఐక్యతతో ఓసిపి Iలో మేడే వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 సైట్ ఆఫీస్ వద్ద ఐక్యతతో మేడే వేడుకలను గురువారం కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి, టిబిజికెఎస్, హెచ్ఎంఎస్, సిఐటియు నాయకులు ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నాయకులు వైవి రావు, డిటి రావు, మల్లేష్ యాదవ్, జి.వెంకటస్వామి, నాగేల్లి సాంబయ్య, దొమ్మటి కొమురయ్య, బొడిగం మల్లారెడ్డి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికాగో అమరుల స్పూర్తితో సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పింగిలి సంపత్ రెడ్డి, ఎం.ప్రభాకర్ రెడ్డి, మామిడి సాంబయ్య, రాజన్న, సలీం, చంద్రశేఖర్ తదితరులున్నారు.

## అందుబాటులో 30 క్వింటాళ్ల విత్తనాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో వేసంగి సాగు కోసం 30 క్వింటాళ్ళ ఐపిఎం!!410!!3(శిఖా) అనే పెసరు రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. దీని పంట కాలం 65 నుంచి 70 రోజులని, ఎకరానికి 8 నుంచి 10 క్వింటా!!ళ్ల దిగుబడి వస్తుందని తెలిపార. ఈ రకం వేసంగిలో వేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. కిలోకు 148 రూపాయలని, 4 కిలోల సంచి ధర 592 రూపాయలని, ఎకరానికి 8 కిలోల విత్తనం అవసరమవుతుందని, విత్తనాలు కావాల్సిన రైతులు డిసిఎంఎస్ పెద్దపల్లి, పిఎసిఎస్ సుల్తానాబాద్, ఎఆర్ఎస్‌కె బేగంపేట, ఎఆర్ఎస్‌కె మంథని, పిఎసిఎస్ శ్రీరాంపూర్, పిఎసిఎస్ నంది మేడారంలో సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా మే డే వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో గురువారం హమాలీ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో,ఐకెపి సెంటర్ వద్ద జెండా ఆవిష్కరించి ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హమాలి సంఘ కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంతో పాటు అబ్బాపూర్, పెద్దాపూర్,కుమ్మరి కుంట పలు గ్రామాల్లో హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో సిఐటియు జెండా



ఆవిష్కరణ చేసి,అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. 1మే 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే కార్మిక పోరాటస్పూర్తిలను గుర్తు చేసుకున్నారు.మేడే అంతర్జాతీయ కార్మిక ఐక్యతకు సంకేతం కార్మిక వర్గ విజయానికి చిహ్నం ,కార్మిక వర్గ ప్రతిఘటన వల్లే ఎనిమిది గంటల పని దినం చట్టం చేయబడింది.అమెరికాలో చికాగో నగరంలో 1886లో మే 1న జరిగిన సమ్మెల ఆనాటి పాలకుల కుట్రలు కుతంత్రాలతో హింసాత్మకంగా మారిందని, హింస ఘటనల్లో నలుగురు కార్మికులు మరణించారు. అనేకమంది రక్తం చిందించారు.ఫలితంగా 1989లో రెండవ ఇంటర్నేషనల్ సమావేశం హే మార్కెట్ ఘటనలో మరణించిన వారిని స్మరిస్తూ అంతర్జాతీయంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మెరుగైన పని పరిస్థితుల కొరకు పోరాడిన దినంగా మే 1 తేదీని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా ప్రకటించిందని గుర్తు చేశారు.అప్పటి బ్రిటిష్ ప్రభుత్వమే మే ఒకటిని సెలవు దినంగా ప్రకటించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు బొమ్మన వేణి అంజయ్య,కొమ్మ నరసయ్య,జంగిలి రాజిరెడ్డి,జంగం భద్రయ్య,భూమల ఐలయ్య,జంగిలి జలపతి,వైద్య సంపత్,రెడ్డిమల్ల నగేష్,బానయ్య,గొడిసెల రాంచంద్రం,ముమ్మడి రవి,కొట్టే సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గం మేడే స్పూర్తితో పోరాడాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కార్మిక వర్గం మేడే స్పూర్తితో పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం పిలుపునిచ్చారు. 139వ మేడేను సిపిఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగాసిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం హాజరై మే డే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఉదయ్, ఆరెపల్లి మానస్, బండారి సదానందం, ఆరెపల్లి మనోజ్, మాచర్ల లక్ష్మణ్, మాచర్ల శంకర్, జబీ, సలీమ్, అమాన్, వంశీ, అరుణ్, బోయిని రమేష్ తదితరులున్నారు.

## కన్న కూతురే కష్టాలు పెట్టింది

(మొదటి పేజీ తరువాయి..)

ఇచ్చారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇస్లాంపురా. చెందిన బూదవ్వ చాలా ఏండ్ల క్రితం భర్త చనిపోవడంతో ఒక్కాగానొక్క కూతురైన ఈశ్వరి అత్తగారి ఊరైన జై తెలంగాణ మండలం నర్సింగాపూర్ లో ఉండేది. ఇంట్లో ఈశ్వరి ఆమె భర్త రాజయ్య కొడుకు చిరంజీవితోపాటు కాలం వెల్లదిసింది ఇటీవల జగిత్యాలలో ఉన్న ఎకరం భూమి ఇంటిని కూతురు తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆ తర్వాత నన్ను వేధించడం మొదలు పెట్టారు అని సూటి పోటి మాటలతో బిడ్డ మనుమడు కొట్టి ఇంట్లోంచి వెళ్ల గొట్టారు అంటూ కన్నీరు మున్నీరైంది బూదవ్వ ఏం చేయాలో తెలియక పది కిలోమీటర్లు నడిచి గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లె అటవీ ప్రాంతంలో పడి ఉంది మనిషి అలికిడి అవడం తో స్థానికులు అధికారులకు సమాచారం అందించారు తన సంచిలో ఉన్న కూతురు ఈశ్వరి ఫోన్ నంబర్ అధికారులకు ఇవ్వగా అధికారులు ఈశ్వరికి కాల్ చేస్తే తమకేం సంబంధం లేదంటూ కాల్ కట్ చేయడం తో రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా భూమి వివరాలను సేకరించి అధికారులు బూదవ్వ కునాయ్యాం చేస్తామని అన్నారు.

## మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన నాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించు కుంటున్నారని మంత్రి తెలిపారు. మంథని పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి జాబితాలో 410 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, ఇండ్ల స్థలం లేని వారికి కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వ స్థలం గుర్తించే కార్యక్రమం కలెక్టర్, ఆర్డీఓ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ప్రజలు ఓపికతో ఉండాలని ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద క్యాంటీన్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి వివిధ అంశాలలో మహిళలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ బకాయిలు త్వరగా చెల్లించాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

రా రైస్ మిల్లర్లు సిఎంఆర్ చెల్లింపులు త్వరగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, జగిత్యాల అధ్యక్షతన జిల్లా సమీకృత కార్యాలయము నందు వానాకాలం 2024, 25 కి సంబందించిన సిఎంఆర్ చెల్లింపులపై రా రైస్ మిల్లర్లతో గురువారం సమీక్షా సమావేశము నిర్వహించినారు. కలెక్టర్ సమావేశములో మాట్లాడుతూ సీఎంఆర్ బకాయిలు చెల్లింపులలో పురోగతి లేదని రైస్ మిల్లర్స్ యాజమాన్యం వారిని సిఎంఆర్ బకాయిలు త్వరితిగతిన చెల్లించాలని లేని ఎడల చట్ట పరమైన చర్యలు తిసుకోనబడునని హెచ్చరించినారు. తదుపరి దీనికి సంబంధించి పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బందికి రోజువారీ లక్ష్యం ప్రకారము వారి పరిధిలోని మిల్లుల నుండి సీఎంఆర్ డెలివరీలు చేయించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అలానే ఎఫ్సీఐ అధికారులు సీఎంఆర్ గోడౌన్ లలో అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చెయ్యాలని మరియు శీఘ్రాది వారు గోడౌన్ నకు వచ్చు స్టాక్స్ దిగుమతి చేసుకొనుటకు సరిపడు హమలిలను సమకూర్చుకోవాలని ఆదేశించినారు. ఇట్టి సమావేశములో, శ్రీయుత అదనపు కలెక్టర్, జగిత్యాల గారు, జిల్లా పౌరసరఫరా అధికారి, జగిత్యాల !!జిల్లా మేనేజర్ పౌరసరఫరా సంస్థ జగిత్యాల గారు,పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది మరియు రా రైసు మిల్లర్లు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి..)

పరిరక్షణకు, పరిశుభ్రతకు నిత్యం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకు వెళ్ళదు. కార్మిక, కర్షకులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ముందుకు వెళ్లడం ప్రస్తుతం అత్యంత అవసరమని మాజీ మంత్రి అన్నారు. కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ..ప్రజాసేవలో పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందని వారికి పలు సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రాధాన్యతను ఇవ్వనుందని చెప్పారు.కార్మికులు లేనిదే సమాజం లేదని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) సందర్భంగా కార్మిక, కర్షక సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాటాల ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన గారు, మాజీ కౌన్సిలర్లు, దాసరి లావణ్య ప్రవీణ్, పల్లె గంగాసాగర్, చుక్క నవీన్, కళ్ళపెల్లి దుర్గయ్య, గుగ్గిళ్ళ హరీష్,పుప్పాల అశోక్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు మారుతి,రాము మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో ఘనంగా మే డే వేడుకలు

**కార్మిక హక్కుల కోసం పోరాడుదాం: కోడెం స్వామి**

ఓదెల ప్రభాతవార్త:



హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా మేడే నిలుస్తుందని ప్రతి కార్మిక వాడలోను ఎంతో ఘనంగా మేడే వేడుకలు జరుపుకుంటారని కార్మికుల హక్కుల కోసం కార్మికులంతా ఎర్రజెండాలు చేతబూని వేడుకలు జరుపుకుంటారు అందులో భాగంగా ముందుగా ఓదెలు మండల కేంద్రంలో 139వ మేడే వేడుకల సందర్భంగా ఏఐటియుసి కార్మిక జెండా ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు మండల కేంద్రంతో పాటు కనగర్తి, మడక, కొలనురు అలాగే ఇతర గ్రామాలలో 139 వ మేడే వేడుకలను వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి ఎర్రజెండా ఎగరవేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓదెల మండల కార్యదర్శి కోడెం స్వామి అనంతరం ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా మేడే నిలుస్తుంది. ఆధునిక టెక్నాలజీ యుగంలో చాలా మంది కార్మికుల చేత చేయించుకోవాల్సి న పనులను సాంకేతికత సహాయంతో చేయించుకుంటున్నారు. అయితే ఎంత టెక్నాలజీ ఉన్నా ఎవరు చేయాల్సి న పనులు వారు చేయాల్సిందే హమాలి కార్మికుల తో పాటు నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రీ, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, సెంట్రింగ్, ఫాల్ సీలింగ్, పెయింటర్, టైల్స్ ఫిట్టింగ్ చేసేవారి పాత్ర కీలకం అన్నారు అన్ని రంగాల కార్మికులను గౌరవిద్దాం మనం ఎంత అభివృద్ధి చెందినా కార్మికులను ఎప్పుడూ చిన్నచూపు చూడకూడదు. టెక్నాలజీతో పనులు వేగంగా చేసుకోవచ్చు కానీ కార్మికులు శ్రమతో చేయాల్సి న పనులు ఎన్నో ఉన్నాయి. కార్మికులు ఎవరికి వారు అప్డేట్ అయ్యి ఇతర పనుకు వెళ్తే నిత్యం అవసరం అయ్యే ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మేస్త్రీ, పెయింటర్ వంటి పనులపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్, గ్రాసరీ, కొరియర్ డెలివరీ బాయ్స్ ఎవరి స్థాయిలో వారు దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారు. అందువల్లే మన పనులు అనుకున్న సమయానికి పూర్తవుతున్నాయన్న విషయం గుర్తుంచుకోవాలి మేడే స్ఫూర్తిగా కార్మికులు హక్కులో కోసం నిరనంతరం పోరాటం చేద్దామని స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఓదెల గ్రామ శాఖ అధ్యక్షులు సూత్రాల స్వామి ఓదెల మండల కార్యవర్గ సభ్యులు రామడుగు వెంకటేష్ హరిపురం గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల సదయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె గట్టయ్య ఓదెల ఓదెల సంఘం నాయకులు సోమిశెట్టి లింగయ్య అప్పని వీరస్వామి గరిగంటి శంకరయ్య హమాలి సంఘం మహిళ కార్మికులు హలీమా తో పాటు వివిధ గ్రామాల కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు

## జోగాపూర్ లో ఘనంగా ప్రారంభమైన బీరప్ప ఉత్సవాలు

**- వైభవంగా పోచమ్మ బోనాలు**

చందుర్తి మే 1 ప్రభాతవార్త:

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో బీరప్ప ఉత్స వాలు గురు వారం ఘనంగా ప్రారంభ మ య్యాయి, ప్రతి ఐదు సంవత్స రాలకు ఒకసారి కుర్మ సంఘం నాయకులు, కుల సభ్యులు బీరప్ప పట్నాలు, ఉత్స వాలను ఘనంగా నిర్వహిం చడం ఆనవా యితీగా వస్తుంది, బీరప్ప ఉత్స వాల సందర్భంగా ఆలయాన్ని రంగుల తో, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు, ఈనెల 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు బీరప్ప ఉత్స వాలను ఘనంగా నిర్వహించేందుకు స్థానిక కుల సంఘ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు, ఉత్స వాల ప్రారంభ సందర్భంగా గురువారం సాయంత్రం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు, ఇంటికొక బోనాన్ని డప్పు చాప్పులతో అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు, రెండవ తేదీన శుక్రవారం రఘు బోనం, మూడవ తేదీన వీర గంధ వేషాలు, గంగా బోనం, 4వ తేదీన బియ్యం సుంకు, లగ్న బోనాలు, ఐదవ తేదీన సోమవారం బీరప్ప కామరాతి కళ్యాణం, 6వ తేదీన జోగుపట్టుట, నాగవేల్లి బోనాలు, 7 వ తేదీన నాగవెల్లి పట్నం,అగ్నిగుండాలు 8 వ తేదీన ఎట్టి మూల్లె లు, 9వ తేదీన గారడి వేషం, దిష్టి కుంభం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు, బీరప్ప ఉత్స వాలతో జోగాపూర్ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన కుర్మ కులస్తులు జోగాపూర్ గ్రామంలో ఉన్నారు,

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన కేంశెట్టి మహేష్ (57) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఒంటరి తనం తట్టుకోలేక జీవితం పై విరక్తి చెంది గురువారం ఇంట్లోని పైపు కు తాడుతో ఉరేసుకొని చనిపోయాడు. మృతుని కుమారుడు సునీల్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## ఇద్దరికీ చూపులు ప్రసాదించిన నేత్రదాత గడ్డం రాజు

ఓదెల ప్రభాతవార్త:

నేత్రదానం చేసిన ఓదెల నివాసి గడ్డం రాజుకు అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఓదెల నివాసి అయిన గడ్డం రాజు గురువారం అనారోగ్యంతో మృతి చెందగా అల్లం సతీష్ నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి. ఆధ్వర్యంలో ఎల్విపి టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించిన తల్లి సరోజన తండ్రి మదనయ్య అన్న సంపత్ తమ్ముడు వినోద్ సహకరించినబంధు మిత్రులకు సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు కొండ్ర వేణు.క్యాతం మల్లేశం జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు నూక రమేష్,ప్రచార కార్యదర్శి వాసు. మేర్గు.సారంగ్గ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు క్యాతంవెంకటేశ్వర్లు .అల్లం.సతీష్.జీడి నవీన్.అభినందనలు తెలిపారు

## పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

చందుర్తి,మే01 : ప్రభాతవార్త:



ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో చందుర్తి మండలం మల్యాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించిన నేపథ్యంలో విద్యార్థులను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర మాట్లాడుతూ, నిరంతం కృషి,అధ్యాపకుల ప్రోత్సా హంతో పదవ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత తో మండలంలోని అత్యుత్తమ పాఠశాలగా గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు.పాఠశాలలో 500 కు పైచిలుకు ఉత్తీర్ణత సాధించిన 11 మంది విద్యార్థులకు సన్మాన కార్యక్రమం తో పాటు జ్ఞాపకాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమర్ నాథ్, రవీందర్,ఝాన్సీ ,మమత,లావణ్య,స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా విద్యాధికారి రాము**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యార్థులు ఉచిత వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి కే రాము పేర్కొన్నారువిద్యార్థులకు ఉపయోగకరంగా వేసవి శిబిరాలు" రాష్ట్ర ఎస్. పి.డి. హైదరాబాద్ గారి ఆదేశాల ప్రకారం జగిత్యాల జిల్లాలో ని ప్రతి మండల కేంద్రం నందు జిల్లా వ్యాప్తంగా వేసవి శిబిరాలు ప్రారంభించబడినవి.ఇందులో భాగంగా జగిత్యాల కేంద్రంలో పురానిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము గా రుప్రారంభించినారు. తదనంతరం విద్యార్థుల తో మాట్లాడుతూ ఇట్టి వేసవి శిబిరంలో ఉచితంగా 15 సంవత్స రాల లోపు విద్యార్థులకు వేసవి సెలవుల వినియోగం కోసం ఉదయం పూట 8:00 గంటలనుండి 11:00 గంటల వరకు విద్యార్థులకు వేదిక్ గణితం, సంగీతం, ఆటలు, ఇంగ్లీష్ మరియు యోగా లాంటి అంశాలలో మెలకువలను నేర్పుతారు .వీరికి బోధనకు స్టేషనరీ మెటీరియల్ను , స్నాక్స్ వాటర్ ఉచితంగా అందించబడును .కావున ఇట్టి శిబిరాలను విద్యార్థులందరూ వినియోగించుకొని బోధనా అంశాలలో మెలకువలను నేర్చుకొని మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని డీఈవో ఆకాంక్షి ంచారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్లు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సబ్జెక్టు ఫోరం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## టెంట్ హౌజ్ సామాగ్రి గోదాంలో అగ్నిప్రమాదం

**లక్షలు విలువ చేసే సామాగ్రి దగ్ధం**

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ నిర్వాహకుడికి చెందిన టెంట్ హౌస్ సామాగ్రి గోదాంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో లక్షలు విలువచేసే సామాగ్రి అగ్నికి దగ్ధం అయింది. బాధితుడు మహమ్మద్ షబ్బీర్ తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి. షబ్బీర్ గత కొన్ని సంవత్స రాల నుండి ఫంక్షన్ హాల్ ను నిర్వహిస్తున్నాడు. ఫంక్షన్ హాల్స్ తో పాటు ఇతర చోట్ల డెకోరేషన్స్ ఏర్పాట్ల కోసం టెంట్ హౌస్, డెకరేషన్ సామాగ్రిని నిల్వ చేయడం కోసం నక్కల పేట గ్రామానికి వెళ్లే దారిలో గోదాం ఏర్పాటు చేసుకున్నాడు. కాగా బుధవారం అర్ధరాత్రి గోదాంలో మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు షబ్బీర్ కు సమాచారం అందించారు. వెంటనే ఆయన తన గోదాం వద్దకు చేరుకొని ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించాడు. వారు వచ్చి మంటలు ఆర్పినప్పటికీ అంతకుముందే విలువైన టెంట్లు, ధర్మకోల్ షీట్స్, ఇతర డెకొరేషన్ సామాగ్రి అగ్నికి హుఆహుతి అయింది. సుమారు రూ. 15 లక్షలు విలువచేసే సామాగ్రి దగ్ధమైందని ఆవేదన వ్యక్తం చేశాడు. గోదాంలో విద్యుత్ సరఫరాలేదని, గుర్తు తెలియని వ్యక్తులు కావాలని గోడ దూకి వెళ్లి నిప్పంటించారని ఆరోపించాడు. ఇట్టి సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొరండ్ల గ్రామానికి చెందిన పడిగల గంగారెడ్డి పడిగల జనార్దన్ రెడ్డి రాజిరెడ్డి పడిగల రాజవ్వ పడిగల రమ పడిగల లచ్చవ్వ అనే వ్యక్తులు పడిగెల అనూష తన భర్త పడిగల మల్లారెడ్డిని తన అత్తమ్మ ను గత కొంతకాలంగా ఎక్కడ కనబడ్డ ఇష్టం వచ్చినట్లు తిట్టడమే కాకుండా మీ భూములు అన్ని మావే అని బెదిరించేవారు అని పడిగెల అనూష కుటుంబం 5 సంవత్సరాల క్రితం 1 ఎకరం నాలుగు గంటల భూమిని వేరే వాళ్లకు అమ్మగా అనూష అత్తకు ఇంకో ఎకరం భూమి మిగిలి ఉంది అయితే కొన్న వారిని బెదిరించి మిగతా ఎకరం మాదే మాకు డబ్బులు ఇవ్వండి అంటూ మాతో ఊరికే కావాలని గొడవలు దిగేవారని పెద్దమనుషులలో మాట్లాడిన వినకుండా అనూష భర్తను అత్తను నిత్యం బెదిరించడంతో 27.04.2025 రోజున పోచమ్మ దగ్గర ఉన్న భూమిని సాపు చేయడానికి వెళ్లగా అక్కడికి వచ్చిన ఈ ఆరుగురు వ్యక్తులు అనూష కుటుంబాన్ని బెదిరించడంతో తన భర్త మానసికంగా కృంగిపోయి వాళ్లు మనల్ని చంపుతారన్న భయంతో పడిగల మల్లారెడ్డి గురువారం ఉదయం రోజున ఉదయం గడ్డి మందు తాగడంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ అడ్మిట్ చేయగా మధ్యాహ్నం సమయంలో చనిపోయాడని పడిగెల అనూష ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు

## మృతురాలికి పదిలో స్కూల్ ఫస్ట్

**- కన్నీరుమున్నీరయిన బాలిక తల్లిదండ్రులు**

వేములవాడ, ప్రభాతవార్త:



అనారోగ్యంతో ఏప్రిల్ 17న మరణించిన ఓ పదవ తరగతి బాలిక ఇటీవల విడుదలైన ఫలితాల్లో మంచి మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్‌గా నిలిచింది. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో జరిగింది. మల్లాపూర్ గ్రామానికి చెందిన ఆకుల నాగచైతన్య (15) అనే బాలిక అదే గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యనభ్యసించింది. అనారోగ్యంతో బాధ పడుతూనే ఆమె టెస్ట్ పరీక్షలు సైతం రాసింది. ఈ క్రమంలో ఏప్రిల్ 17న ఆ బాలిక అనారోగ్యంతో మరణించింది. చదువుకుంటేనే భవిష్యత్ ఉంటుందని తల్లిదండ్రుల సూచనలతో కష్టపడి ఆ బాలిక విద్య నభ్యసించింది. అయితే బుధవారం విడుదలైన పది ఫలితాల్లో ఆ విద్యార్థినికి 510 మార్కులు వచ్చి స్కూల్ ఫస్ట్‌గా నిలిచింది. కాగా ఈ విషయాన్ని ఉపాధ్యాయులు బాలిక తల్లిదండ్రులకు తెలుపగా వారు కన్నీటి పర్యంతం అయ్యారు. పాఠశాలకు సైతం వచ్చి కూతురు తలుచుకుంటూ విలపించారు. వారి రోధనలు చూసిన అక్కడున్న వారు సైతం బావోద్వేగానికి గురయ్యారు.

# కోరుట్ల వార్త

## విద్యార్థులు అంకితభావంతో చదివి అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో నిలవాలి..

**పది తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘన సన్మానం**

భీమారం, ప్రభాతవార్త :



బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల నేపథ్యంలో భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో హై స్కూల్ విద్యార్థులు ఉమ్మడి మేడిపెల్లి మండలంలోనే 1వ ర్యాంక్ చిలువేరి విధుష(568), 2వ ర్యాంక్ ఎ.ఆకాంక్ష (546), 3వ ర్యాంక్ బి.అక్షయ (546) మండలంలోనే అత్యధిక మార్కులు సాధించడం జరిగింది.13 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి గారు ఆ విద్యార్థులను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం నరేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో చదివి తల్లిదం డ్రులతో పాటు పాఠశాలకు మరియు గ్రామ ప్రజలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి దేశానికి ఉపయోగపడే విధంగా ఉన్నతమైన నటువంటి స్థానాలకు ఎదగాలని చెప్పి ఆకాంక్షి ంచారు. మండలంలో ఆయా గ్రామాలలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థులు లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అజేయ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, మాజీ ఉపసర్పంచ్ ఎండి మబ్బుల్, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, సోషల్ మీడియా ఇన్చార్జ్ భూరం అరుణ్, అడ్లగట్ట ప్రేమ్, చెత్పెల్లి నాగరాజ్, అవా శంకర్, సురకంటి రాజిరెడ్డి, పడాల వెంకటచారి, బాలసని మారుతి, బక్కురి నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## కోరుట్లలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సంబరాలు

**కోరుట్ల ప్రభాతవార్త:**

139 వ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా అరుణ పతాకాలు ఎగరవేసి ఘనంగా సంబురాలు జరిపారు. గురువారం రోజు మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఐ కార్యాలయంలో మున్సిపల్ హమాలి సంఘం ఇతర కార్మిక అడ్డాలలో వీధులలో ఎర్రజెండాలు ఎగరవేసి ఘనంగా మేడే ఉత్సవం సందర్భంగా పలు రంగాల్లో పనిచేసే కార్మికులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం బ్రిటిష్ పాలనలో 8 గంటల పరిధిలో కోసం రక్తతర్పణం చేసిన కార్మికుల స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా ఉందన్నారు. నేటి కేంద్ర ప్రభుత్వం నాటి 29 చట్టాలను మార్చివేసి నాలుగు కోడలు విభజించి ఉన్నత వర్గాలకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు కోడ్ల విభజించి అమలు పరచాలని చూస్తున్నారన్నారు. దీని ఫలితంగా ఎనిమిది గంటలకు బదులు 12 గంటలు పని చేయాలని ఎలాంటి హక్కులు లేకుండా విధులు నిర్వహించాలని ఈ చట్టాలను అమల్లోకి తెస్తుందన్నారు అంతే కాకుండా కార్మిక సంఘాలు సాధించిన హక్కులను సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేయడం కోసం కుట్ర అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి చైతన్యవంతం కావాలని, కార్మికులు కార్మిక సంఘాలు ఈ కుట్రలో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ నెల 20 తారీకున కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలకు



నిరసనగా దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని, ఈ సమ్మెలో కార్మికులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, బీడీ కార్మికులు, హమాలీ కార్మికులు, అంగన్వాడి కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

కథలాపూర్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి, ఆధ్వర్యంలో గురువారం కథలాపూర్ మండల కేంద్రంలో , కేంద్రప్రభుత్వం జనాభా లెక్కలతో పాటే ,కులగణన జరిపే విధంగా తీసుకున్న నిర్ణయానికి హర్షిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి, పాలాభిషేకం చేసి స్వీట్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దయ్య లక్ష్మ ణ్నరస్యయ్య, కాసోజీ ప్రతాప్,కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి,కంటే రాజం, మల్యాల శ్రీకర్, కోడిపెల్లి అనీల్, గంగామల్లయ్య, కోరుట్ల రాజేష్,చారి,మారుతి, శ్యామ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సిగ్నేచర్ డే వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల కోరుట్లలో 2022 25 బ్యాచ్ బీకాం, బిబిఏ విద్యార్థులు సిగ్నేచర్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కళాశాలలో జరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఆటపాటలతో ఉల్లాసంగా గడిపి వారి యొక్క స్నేహం కలకాలం వర్థిల్లాలన్నారు. కష్టసుఖాల్లో కూడా ఒకరికొకరు అండగా నిలవాలని ఒకరి సంతకాలని ఒకరు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నరేష్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఓదార్చి ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు. పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేసిన నరేష్ లేకపోవడం బాధాకరమని, మీ కుటుంబ సభ్యుల్లో నేను ఒకడిగా మీకు అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కల్లూరు గ్రామనికి చెందిన రాజారపు ప్రకాష్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరమార్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేష్, సందయ్య లతోపాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీకై స్థల పరిశీలన

మేడిపల్లి, ప్రభాతవార్త :



ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో మేడిపల్లి మండల కేంద్రంలో ఏఎంసి మార్కెట్ కమిటీ భవన నిర్మాణం కొరకు గురువారం స్థల పరిశీలన చేశారు. మేడిపల్లి మండల కేంద్రంలో ఏడిఎం జిల్లా అధికారి మార్కెట్ కమిటి సెక్రటరీ పరిశీలించి నివేదిక అందజేయన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటి అధ్యక్షులు మ్యాదం వినోద్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని భారతీయ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ సంఘ నాయకులు ఎంబేరి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ సంఘ కమిటీ సభ్యులు, ఆలయ చైర్మన్ ఎతిరాజాం నర్సయ్య, ఆలయ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

భీమారం, ప్రభాతవార్త :

బుధవారం వెలువడిన 10 వ తరగతి పరీక్ష ఫలితాలలో జడ్పిహెచ్ఎస్ భీమారం 100శాతం ఉత్తీర్ణత తో పాటు స్కూల్ టాపర్ గా ఫస్ట్ చింతకింది శ్రీజ 540 , సెకండ్ పుప్పాల రచన 531, థర్డ్ మందుల మను శ్రీ 530, చెక్కపల్లి సుచిత్ర 519,గంప రూచిత 511, ద్యావనపల్లి పవిత్ర 509 , ఆరుగురు కి 500 పైగా మార్కులు సాధించారు...అలాగే 100శాతం ఉత్తీర్ణత సాధించారు. అనంతరం టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను స్కూల్ ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్,స్కూల్ చైర్మెన్ లావణ్యలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణ రఘు మాజీ ఉపసర్పంచ్ రాజు, మాజీ ఎంపీటీసీ అర్జున్,రాకేష్ ప్రకాష్ ,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



## మేడే పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో భారతీయ కమ్యూనిస్టు పార్టీ, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మేడే సమరశీల పోరాటాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ "ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల విశ్రాంతి, ఎనిమిది గంటల వినోదం" అనే నినాదంతో చికాగో కార్మికుల ఉద్యమం ప్రారంభమయినదనిమతవిద్వేషాలను,ప్రాంతీయ విభేదాలను రెచ్చగొడుతున్న పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రపంచ ఆధిపత్యానికై సామ్రాజ్యవాదులు చేస్తున్న కుట్రలను ప్రతిఘటిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎదులపురం గంగరాజాం, ఎద్దండి భూమయ్య, మునుగోరి హనుమంతు, పిట్టల నారాయణ, ముస్కెం జలంధర్, బొల్లె లక్ష్మణ్, బుల్లి రాజయ్య, ఎదులపురం శ్రీను, మునుగోరి గంగ నరసయ్య, గంగరాజు, బోద రెడ్డి భూమయ్య, చెరుకూరి రాజేశం, మహేష్, శ్రీనివాస్, పల్లి రాములు, లక్ష్మ ్మరాజం, పవన్ రావు, సిలివేరి గంగ చారి, గంగు, దాసరి లక్ష్మణ్, గంగారాం తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుల గణనతో ప్రతి ఒక్కరికి న్యాయం

**ప్రభుత్వ విప్ లక్ష్మణ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**రాహుల్, ఖర్గే, సిఎం, పీసీసీ చీఫ్ చిత్రపటాలకు పాలాభిషేకం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





కుల గణనతో ప్రతి ఒక్కరికి న్యాయం జరగడంతో పాటుసామాజిక న్యాయం చేసేందుకే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్స్ తోనే నిమ్న వర్గాలు ఫలాలు పొందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి, తాజా మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి లు అన్నారు.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ల చిత్రపటాలకు నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డీసీసీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లు మాట్లాడుతూ రాహుల్ గాంధీ గత ఎన్నికల ప్రణాళికలో కుల గణన చేపడుతామని హామీ ఇవ్వడం తోపాటు కుల గణన చేపట్టాలనే రాహుల్ గాంధీ డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి కుల గణన చేపడుతామని ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.,కుల గణన తోనే ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వారికి జనాభా వివరాలు వెల్లడవుతాయని చెప్పారు. సమాజం లోని నిరుపేద వర్గాలకు న్యాయం చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ కులగనన అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో చేర్చిందనీ,జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ మేరకు జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ విధి లేని పరిస్థితుల్లో కులగన చేపట్టాలని ముందుకు రావడం జరిగిందని తెలిపారు.,కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రిజర్వేషన్ల 50 శాతానికి మించకూడదనే నిబంధనలను సవరించి ప్రస్తుతం బలహీన వర్గాలకు అమలు చేస్తున్న 29 శాతం రిజర్వేషన్ల స్థానంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేశారు.,విద్యా ఉద్యోగ అవకాశాలు కేవలం ప్రభుత్వ కార్యాలయాలోనే కాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో సైతం అమలు చేయాలని,ప్రైవేట్ పాఠశాలల్లో సైతం రిజర్వేషన్లు అమలయ్యేలా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి గాజంగి నందయ్యా, కల్లెపెల్లి దుర్గయ్య,బండ శంకర్, గాజుల రాజేందర్,బీరం రాజేష్,మన్సూర్ అలీ, నేహాల్, అల్లాల రమేష్ రావు,పుప్పాల అశోక్,నక్క జీవన్, బారి,గుండా మధు,పూర్ణ చందర్ రెడ్డి, గిరిధర్, రఘువీర్ గౌడ్, తోట నరేష్,గోవు రాజిరెడ్డి,ధ్యావర శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# ఎప్పటికప్పుడు కొనుగోళ్ళ వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలి

**అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలలో గురువారం రోజున తిప్పన్నపేట హైదర్పల్లి ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత అనంతరం ఐకెపి నిర్వాహకులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి ధాన్యం అమ్మిన రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని తద్వారా రైతులకు డబ్బులు వెంట వెంటనే జమ అవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వివరాలు రవాణా తూకం హమాలీ పని తీరు ఆన్లైన్ లో నమోదు ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించి కొనుగోలు కి సంబంధించి వెంట వెంటనే అనగా ముందుగా రైతు నమోదు వివరాలు వారి ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ బ్యాంక్ పాస్ బుక్ వివరాలను నమోదు చేయాలనీ తరువాత ధాన్యం అమ్మగానే మళ్లీ ధాన్యం వివరాలను నమోదు చేయాలనీ సూచించారు వేసవి ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు కూడా సహకారం అందివ్వాలని నిర్వాహకులు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని అన్నారు వారి వెంట అర్బన్ మండల తహసీల్దార్ రామ్ మోహన్ రూరల్ అర్బన్ నాయబ్ తహసీల్దార్ తిరుపతి కార్తీక రెడ్డి డి.టి. వరప్రసాద్ రాజేంద్ర ప్రసాద్ ఎపియం వి. గంగాధర్ సి. సి. విద్యాసాగర్ కమిటీ సభ్యులు సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు

---

# కార్మిక కర్షక వ్యవస్థలు బాగుంటేనే దేశం బాగుంటుంది

**ఎల్ఐసి ఎఐఎ అధ్యక్షులు**

**ఆమందు రాజ్ కుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

దేశంలో కార్మిక కర్షక వ్యవస్థలు బాగు పడితేనే దేశం బాగు పడుతుందని ఎల్ఐసి ఎఐఎ అధ్యక్షులు ఆమందు రాజ్ కుమార్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్. ఐ.సి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గురు వారం జగిత్యాల పట్టణంలోని భారతీయ జీవిత భీమా సంస్థ కార్యాలయం ఎదుట కార్మిక జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఎఐఎ అధ్యక్షులు ఆమందు రాజ్ కుమార్ మాట్లాడారు. ఈ దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను, రైతులను (కర్షకులను) ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికీ అనేక కార్యాలయాలలో కార్మికులను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా, దినసరి వేతన కూలీలుగా పని చేస్తున్నారని వివరించారు. వారందరినీ పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలదేనని అన్నారు. ప్రస్తుత ఉద్యోగులతో పాటు ఎల్.ఐ.సి.ఏజెంట్లకు సైతం పెన్షన్ విధానం ప్రవేశ పెట్టాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం ఎల్ఐసి ఎఐఎ సంస్థ సి.ఐ.టి.యు. కు అనుబంధంగా ఎంతో కృషి చేస్తుందని వివరించారు. జెండా ఆవిష్కరణలో పలు రకాల నినాదాలు చేస్తూ ప్రపంచ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలని కోరారు. పలువురు వక్తలు మాట్లాడుతూ కార్మిక వ్యవస్థ, శ్రమ దోపిడీ, ప్రభుత్వాల పాలనా విధానం పై, సంక్షేమ పథకాల అమలుపై భిన్నాభిప్రాయాలు వెలి బుచ్చారు. సెంటీరియన్, హాఫ్ సెంచరియన్ ఏజెంట్లను, సంఘం సేవకులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన



కార్యదర్శి రేగొండ లక్ష్మీ కాంతం, కోశాధికారి మహంకాళి ప్రభాకర్, ఉపాధ్యక్షులు రౌతు నర్సయ్య, ముఖ్య సలహాదారు ఏనుగు గంగారెడ్డి, సహాలహా దారులు, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, కాసారపు లక్ష్మీ నారాయణ, జెల్లా అశోక్, చిలుక లక్ష్మీ నారాయణ, పుల్కం జలపతి, గొల్లపల్లి రాజేశం, ఏనుగు ఆనందరెడ్డి, తాటికొండ వినయ్, వీరబత్తిని శ్రీనివాస్, నిజాం నాగరాజు, గాజుల శ్రీనివాస్, మిఠాయి శ్రీనివాస్, రాజు, లక్ష్మణ్, రాజశేఖర్ తదితరులు

---

# అదనపు ఎస్పీకి ప్రశంస పత్రం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో గ్రూప్1, గ్రూప్3 2024 పరీక్షలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన జిల్లా పోలీస్ నోడల్ అధికారి అదనవు ఎస్పీ భీమ్ రావుకి అప్పటి టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అదనవు ఎస్పీ ని అభినం దించి వారికి ప్రశంస పత్రా లను అందజేసి భవిష్యత్తులో కూడా సమర్థ వంతంగా విధులను నిర్వహించాలని కోరారు..



---

# జగిత్యాల వార్త

## అంగన్వాడీలకు వేసవి సెలవుల పట్ల హర్షం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు మే నెల పూర్తిగా వేసవి సెలవులు ప్రకటించడం పట్ల అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ప్రాజెక్టు లీడర్ ఎస్. దయావతి హర్షం వ్యక్తం చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా గర్భిణీలు, పిల్లలు అంగన్వాడి కేంద్రానికి రావడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ క్రాంతి వెస్లీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఏఐటీయూసీ, ఇతర సంఘాలతో జరిపిన చర్చల్లో మే నెల మొత్తం అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ఇస్తున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ ప్రకటించార ని పేర్కొన్నారు. లబ్ధిదారులకు నెల రోజులకు సరిపడే ఆహార సరుకులను ఇంటికే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తమ విజ్ఞప్తి మేరకు అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు వేసవి సెలవులు ప్రకటించిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, కమిషనర్ ఇతర అధికారులకు ఏఐటీయూసీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్లు పోరండ్ల శారద, వనిత పద్మ, మమత తదితరులు ఉన్నారు.

## విద్యార్థిని అభినందించిన జిల్లా విద్యాధికారి

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామ జెడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి బుస హర్ష 576 మార్కులతో జిల్లా పరిషత్ ప్రభుత్వ విద్య సంస్థల్లో మంచి మార్కులు సాధించినందుకు గాను,జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులలో రెండవ స్థానంలో నిలిచిన సందర్భంలో, జగిత్యాల జిల్లా విద్యాధికారి శ్రీ కె. రాము విద్యార్థి బుస హర్ష ని మరియు వారి తల్లిదండ్రులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము గారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల ఫలితాలలో మరియు ఉత్తమ మార్కుల సాధనలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయుడిని మరియు ఉపాధ్యాయులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుమార్, ఆనంద్, గోవర్ధన్, వెంకటేష్, విగ్నేష్, వంశీ పాల్గొన్నారు.

## మార్కండేయ దేవాలయంలో భవద్గీత శిక్షణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం లో,టి. టి. డి. హిందూ ధర్మ ప్రచార పరిషద్ జగిత్యాల ఇంచార్జి ఆకుబత్తిని శ్రీనివాస్, పద్మశాలి సేవా సంగం అధ్యక్షులు భోగ గంగాధర్(జీ ఆర్), ఆలయ ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, కోశాధికారి కొక్కుల ప్రభాకర్,గీతా సత్సంగం ప్రధాన కార్యదర్శి పాంపట్టి రవీందర్, ల ఆధ్వర్యంలో, ఘనంగా జరుగుతున్న భగవద్గీత శిక్షణ తరగతులు గురువారంతో 6 వ రోజుకు చేరాయి. పిల్లలు మహిళలు ఎంతో ఆసక్తితో ఈ భగవద్గీత శిక్షణ తరగతులకు ప్రతిరోజు సుమారు ఐదు గంటలకు హాజరవుతున్నారు.ఈ నాటి కార్య క్రమం లో భగవద్ గీత శిక్షకులు గుడికందుల వెంకన్న, ఆసం అంజనేయులు, ,సామాజిక కార్య కర్త తవుటు రాంచంద్రం, విద్యార్థిని, విద్యార్థులు, మాతలు, ప్రముఖులు, ఆలయ కార్యవర్గ సభ్యులు ఎంత ఆ సక్తితో భగవద్గీత శ్లోకాలు నేర్చుకుంటున్నారని, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం పేర్కొన్నారు.

# ఘనంగా 139వ మే డే జెండా ఆవిష్కరణ

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలో 139వ మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘం టిఎస్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ వర్కర్స్ యూనియన్ పాత బస్టాండ్ వెల్లుల్ల రోడ్ లో భవననిర్మాణా కార్మిక సంఘాలతో ఏర్పాటు చేసిన జెండాను జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్ ఆవిష్కరించారు. ఈసందర్భగా ఆయన మాట్లా డుతూ...కార్మికులందరికి 139వ మేడే శుభా కాంక్షలు తెలిపారు. మేడే కార్యక్రమం ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరూ జరుపుకునే కార్యక్రమం అని అన్నారు. ఎందరో కార్మికుల త్యాగల ఫలితంగా మనకు 44 కార్మిక చట్టాలు అమలులోకి వస్తే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వాటిని రద్దుచేసి కేవలం నాలుగు కార్మిక చట్టాలను అమలు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పూర్వ చట్టాల అమలుకై దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల ధర్నాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కార్మికులను కోరారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి 44 చట్టాలను అమలుపరిచే వరకు కార్మిక సంఘాలతో నిరంతరం ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్ సంఘం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్, పొన్నాల ఎల్లెష్ ,జనగాం రమేష్, మాతంగి శ్రావణ్, చౌదరి శివకుమార్, కాతా వినయ్ ,మరంపల్లి రాజు, మహమ్మద్ హాఫీజ్, ఒడ్నాల రాకేష్ జనగాం నర్సింహులు, ముజ్జు, ప్రశాంత్, భజరగ్, దేవేం దర్, రామచంద్రం, లంకరిషికేష్, మహంకలిరాజు, వ ాధవ్, కొడిచేర్ల దేవరాజం, కాత సంజీవ్, తిరుపతి, తుడి నాగరాజు, జమీల్, చిట్యాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




## బిసి కుల గణన చరిత్ర ఆత్మక నిర్ణయంతో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాత వార్త:



దేశవ్యాప్తంగా బీసీ కుల గణన నిర్వహించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు హాజరై, నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రశంసించారు. బీసీ కుల గణన నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తామని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి బీసీ కుల గణన చరిత్ర ఆత్మకు నిర్ణయాన్ని ప్రజలకు వివరిస్తూ కులగనలలో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. బీసీల హక్కులను గుర్తించి చిత్తశుద్ధితో తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రజల నుంచి అన్ని వర్గాల పట్ల సమాన దృష్టికోణం కలిగిన నాయకుడు నరేంద్ర మోదీ యే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, రాష్ట్ర స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, జిల్లా నాయకులు చింతల శ్రీకర్ గౌడ్, సుంకే అశోక్, చెట్లపెల్లి సత్యనారాయణ గౌడ్, గడ్డం రాజిరెడ్డి, రవి, శివారెడ్డి, జుంగుల అనిల్ గౌడ్, పుల్ల సౌజన్య, బొడ్ల నరేష్, గోపవేని రమేష్ యాదవ్, పాంపట్టి ఆనంద్, జెట్టి రూపేష్, కోయిల్ కర్ లింగేశ్వర్, తల్లోజు భాస్కర్, కాదస్తు శ్రీనివాస్, ముక్క నరేష్, తోగిటి రమేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మే డే ఉత్సవాలలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:




ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికుల కు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ )నాయకులు సుతారి రాములు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగూడెం లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి విరాళాల వెల్లువ

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం జరిగింది. ఈ మధ్యే విగ్రహా ప్రతిష్టపన జరిగిన దేవాలయానికి కొండ కిషన్ గౌడ్ రూ. 50వేలు విరాళంగా అందజేశారు. తేలు నరేష్ 2 లక్షల 50వేలు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఒక లక్ష 50వేలు, వేలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు సుదవేణి రవి, ఉపాధ్యక్షులు సుందరగిరి సత్యం కార్యవర్గ సభ్యులు పుల్ల శ్రీను, మరిపెల్లి గంగాధర్, మల్యాల గంగాధర్, సుందరగిరి శ్రీను, ధర్మపురి, గాజర్ల గంగాధర్ మరియు గౌడ కుల సంఘ పెద్దమనషులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుమడుగు సహకార సంఘం కార్యదర్శి సస్పెండ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ధాన్యం కొనుగోళ్లలో అంశం లో నిర్లక్షంగా వ్యవహరిస్తున్న రాయికల్ మండలం ఉప్పు మడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి తిరుపతి ని సస్పెండ్ చేస్తూ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సంఘం పాలక వర్గానికి ఆయన ఆదేశాలు జారీచేశారు. ఉప్పుమడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించకపోవడం తో పాటు ధాన్యం కొనుగోళ్ల కు సంబంధించి హమాలీలను ఏర్పాటు చేయకపోవడం తో వీరాపూర్ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యం లో వీరాపుర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, రాయికల్ తహసీల్దార్ ఖయ్యూం, డి టీ గణేష్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయి కుమార్ లు గురువారం సందర్శించి ధాన్యం కొనుగోళ్ల చేపడతామని తెలిపారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే రైస్‌మిల్లులకు తరలించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత

సారంగాపూర్ ప్రభాత వార్త :



కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత పేర్కొన్నారు ఆకస్మికంగా గురువారం మండల కేంద్రం లో ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని, నాయకపు గూడెం , రేచపల్లి , లచ్చ నాయకా. తండా. గ్రామములోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాలలో గన్ని బ్యాగులు, తాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో అలసత్వం వహించరాద న్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన ఒకటి, రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు. వారి వెంట తహసీల్దార్ జమీర్ నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం లో ప్రతిష్టాత్మకంగా కుల గణన చేపట్టి, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా, అసెంబ్లీ లో కుల గణన పై ఆమోదం తెలిపిదేశానికి దిక్సూచిగా మారీ కేంద్రం పై ఒత్తిడి తెచ్చి, కేంద్ర ప్రభుత్వం, క్యాబినెట్ కమిటీ దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టడానికి ఆమోదం తెలపడం పై జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సమావేశం లో మినిస్టర్స్ పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు అది శ్రీనివాస్ విప్ ,ఎంపీ కిరణ్ కుమార్ ,వీర బతిని అనిల్, సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ, తదితరులు ఉన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల లోని ముత్యంపేట గ్రామంలో పెద్దమ్మతల్లి జాతరను గురువారం ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మతల్లిని మెట్పల్లి నుండి అద్దకంగా తీసుకువచ్చి అమ్మవారిని ర్యాలీగా ముత్యంపేట వరకు మహిళలు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి మహిళలు ముక్కులు చెల్లించుకున్నారు.

## భూ భారతి పై పోలీస్ అధికారులకు అవగాహన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి 2025 చట్టంపై పోలీస్ అధికారులకు అవగాహన పెంచే ఉద్దేశంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ,అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఆర్ డి ఓ మధుసూదన్ భూ భారతి లోని ముఖ్య అంశాలను, ప్రయోజనాలను ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. ప్రభుత్వ భూముల రక్షణ, ప్రజల హక్కుల హామీ, భూ వివాదాల పరిష్కారంలో పారదర్శకత పెంపు వంటి అంశాలపై స్పష్టతనిచ్చారు. భూ సమస్యల గురించి వచ్చి ఫిర్యాదుల పట్ల పోలీస్ శాఖ వ్యవహరించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు.

సిరిసిల్ల వార్త

## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

:ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు గురువారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మే డే దినం పురస్కరించుకొని మండల కేంద్రంలో పలు ప్రాంతాల్లో కార్మిక జెండాను ఆవిష్కరించారు. పారిశుధ్య కార్మికులు, భవన నిర్మాణ సంఘ కార్మికులు, పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఆవిష్కరింపజేశారు. ప్రపంచ అభివృద్ధికి కార్మికులే కీలకమని కార్మిక శక్తిని పలువురు కొనియాడారు. కార్మికులు లేనిది ఏ రంగం లేదన్నారు. అందుకే కార్మికులను గుర్తించి కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ పీసీసీ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, భవన నిర్మాణ సంఘ అధ్యక్షులు కొండలరావు, గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, పారిశుద్ధ్య సంఘ నాయకులు దమనపేట అంజా గౌడ్, బరిగెల బిక్షపతి, ఎర్రోళ్ల సకులవ్వ, దోశల ఉపేంద్ర, మల్యాల రాజ్వీర్, వికాస్ బాబు, నాందేడ్ అనిల్, అభిలాష్, మద్దెల శ్రీనివాస్, రమేష్, ఉపేంద్ర లతోపాటు వివిధ సంఘాల కార్మిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## దోపిడీ నిర్మూలనకు కార్మికులు ఐక్యంగా పోరాడాలి

*రాజన్న సిరిసిల్లసిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

దోబిడి నిర్మూలనకు కార్మికుల ఐక్యంగా పోరాడాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పరకాల రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం మే డే సందర్భంగా సిరిసిల్ల, బి వై నగర్ లోని సిఐటియు భవన్ వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ జిల్లా అధ్యక్షులు పర్కాల రవిందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తరాలు మారినా శ్రామికుల తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దోపిడీ రూపం మారింది మినహా కార్మికులు సాధించవలసిన సమస్యలు చాలా ఉన్నాయి. ఈ ఆధునిక యుగంలో శ్రామికులు ఐకమత్యంగా పోరాడవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 8 గంటల పని దినం కోసం1886 లో అమెరికాలోని చికాగో నగరంలో మార్కెట్ ముందు జరిగిన ప్రదర్శనలో



కాల్పులకు మరణించిన వారి సాక్షి గా కార్మిక, శ్రామికుల పోరాటానికి చిహ్నంగానే ప్రతి సంవత్సరం మే డే జరుపుకుంటున్నాము అన్నారు. అనీ ఇప్పటికీ అనేక రంగాల్లో శ్రమ దోపిడీ జరుగుతూనే ఉందని బహుళ జాతీయ కంపెనీలు అనేక రకాలుగా కార్మికులను దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కోశాధికారి అంబటి రమేష్, జిల్లా కార్యదర్శులు ఆడెపు శివ కుమార్, కొత్వాల్ ప్రవీణ్, కోటగిరి లక్ష్మణ్, గాలిపెల్లి సంతోష్ కుమార్, దాసరి చంద్రశేఖర్ గార్లు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులకు కటకం పరామర్శ

*గంభీరావుపేట, ప్రభాతవార్త*



:గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ హమీద్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం గురువారం పరామర్శించారు. హమీద్ సహోదరుడు ఎండి జావిద్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం, పట్టణ అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ కోటలింగం, ఎడబోయిన ప్రభాకర్, పార్టీ సోషల్ మీడియా శంకర్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, సీనియర్ నాయకులు ఎర్ర నర్సయ్య, లక్ష్మీ నారాయణ గౌడ్, బంగ్ల రాజు గౌడ్, జంగం రాజులు, మల్లయ్య యాదవ్, సుత్రాతుల్ల, వేపాల వెంకటి, గుడికాడి బాలయ్య, లక్కం నాంపల్లి, టేకుమల్ల ప్రవీణ్ కుమార్, గంద్యాడపు శంకర్, దేశెట్టి రాజశేఖర్ లు పాల్గొన్నారు.

# కష్టజీవుల గుండెల్లో ఎర్రజెండా ఎప్పుడు పదిలమేమే

### 20న సార్వత్రిక సమ్మె లో భాగస్వాములు కండి..వీర్నపల్లి మేడే బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

కార్మికులు తమ హక్కుల సాధన కోసం తుపాకీ గుళ్ళకు ఎదురేగి ఉరికంబాలెక్కి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను ఐక్యంగా ప్రతిఘటించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు గురువారం వీర్నపల్లి మండల కేంద్రంలో సిపిఎం సిఐటియు ల సంయుక్త ఆధ్వర్యంలో 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నుండి రుపెక్కిన ఏకరూప దుస్తులతో అమరవీరుల స్థూపం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం సిపిఎం అరుణ పతాకాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టిఎస్ స్కైలాబ్ బాబు, సిఐటియు పతాకాన్ని మండల సిఐటియు అధ్యక్షులు వెంకట్ ఎగురవేశారు అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎంపీటీసీ మల్లారపు అరుణ్ కుమార్ అధ్యక్షత కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన టూరిస్టులకు అమరులైన కార్మికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బాబు మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణ కోసం మే 20న జరుగే సార్వత్రిక సమ్మె లో కష్టజీవులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు కార్మికులు ఉదయం 10 గంటలకు పనికి వెళ్లి సాయంత్రం 6 గంటలకు ఇంటికి వస్తున్నారంటే కారణం నాడు మేడే కార్మికులు చిందించిన విజయమని చెప్పారు కార్మికులు పోరాడి సాధించుకుంటున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ కార్పొరేట్ దిగ్గజాలకు కార్మికుల కష్టార్జితాన్ని దోచిపెడుతున్నారని విమర్శించారు 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ సర్కారు ఒక కలం పోటుతో రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చిందని విమర్శించారు అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ వంటి కనీస హక్కులు కూడా లేవన్నారు దుర్భర దారిద్రం అనుభవిస్తున్నారని చెప్పారు మేడే కార్మిక దినోత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదని అది ఒక వర్గ పోరాట స్ఫూర్తి దినమని పేర్కొన్నారు కార్మిక వర్గం ఆర్థిక పోరాటాలకే పరిమితం కాకుండా సమాజంలోని అన్ని రకాల అంతరాలను నుండి విముక్తి చేయటానికి కృషి జరపాలన్నారు రోజువారీగా పెరుగుతున్న ధరలు కార్మికులకు వస్తున్న చాలీచాలని జీతాల తో కార్మిక వర్గం దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తుందన్నారు బిజెపి పాలిత రాష్ట్రం ఉత్తర ప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ సర్కార్ 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచి పెంచిందన్నారు మే 24 దేశవ్యాప్తంగా కార్మిక వర్గం చేస్తున్న సమ్మెతో దేశంలోని మోడీ మెడలు వంచి కార్మిక వర్గ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు మోడీ విధానాలు ఒవైపు మత విద్వేషాలు రెచ్చగొడుతూనే కార్మిక వర్గ ఐక్యతను విచ్చిన్నం చేస్తుందన్నారు మరోవైపున కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ పేదలపై పెనుభారాలు మోపుతుందన్నారు పీడిత వర్గ ఐక్యతను చదరగొడుతూనే మరోవైపున కార్మిక వర్గం నడ్డి విరిచే పెనుభారాలు మోపుతుందన్నారు మనువాద కార్పొరేట్ మైత్రి పై కార్మిక కర్షక ఐక్యమైత్రి ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలతో విజయం సాధించాలన్నారు ఎర్ర జెండా మాత్రమే పేదల హక్కులను రక్షి స్తుందని పేదలు ఎప్పుడు ఎర్రజెండాను తమ గుండెల్లో పదిలంగా భద్రపరుచుకుంటారని చెప్పారు ఎర్రజెండాను రక్షి ంచుకుంటేనే పేదల హక్కులు రక్షి ంచబడతాయని చెప్పారు వీర్నపల్లి మండలంలో సిఐటియు సిపిఎం సారథ్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ఐక్యంగా పోరాడి వారాంతపు ఆదివారం సెలవు పొందుతున్నారని పోడు భూముల ఉద్యమం సుదీర్ఘ కాలం పాటు జరిగి అక్రమ కేసులు బనయించబడినప్పటికీ 786 మందికి పోడు పట్టాలు పోరాటాల ద్వారా వచ్చాయని చెప్పారు పోరాటాలే కష్టజీవుల బతుకులకు వెలుగులు నింపుతాయని చెప్పారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ఏఎంసి చైర్మన్ రాములు నాయక్ సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం వివిధ రాజకీయ పార్టీల నాయకులు కాంతయ్య, భగవంతం,జంగం అంజయ్య, సిఐటియు జిల్లా నాయకులు నరేందర్,రాజేల్లయ్యఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జూలపల్లి మనోజ్ కుమార్,దినకర్,భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షులు వెంకటి,హమాలి యూనియన్ అధ్యక్షులు రాజేశం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నరసయ్య రాజయ్య, ఆశవర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అనిత, రాణి,వివోఏ సంఘం మండల అధ్యక్షులు స్వప్న,ఆటో యూనియన్ అధ్యక్షులు సంజీవ్, ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అనిల్, రాజ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు




## ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



దేశంలో జనగణనతో పాటు, కుల గణన నిర్వహిస్తామని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర క్యాబినెట్ నిర్ణయించడాన్ని హర్షిస్తూ గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీ రాభిషేకం నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు గంట అశోక్ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని రాష్ట్రాలలో కుల గణన చేసి, బీసీ లందరికీ న్యాయం చేయాలని ఉద్దేశంతోనే ప్రతి రాష్ట్రంలో కుల గణన చేయాలని పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేయడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ప్రధానికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, ప్రసాద్ రెడ్డి సీనియర్ నాయకులు రాజు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్, అధ్యక్షులు విగ్నేష్ నాయకులు బంధారపు దేవేందర్, మల్లేష్ యాదవ్, సత్యనారాయణ, చంద్రం యాదవ్, నాగరాజు గౌడ్, స్వామి, ఆంజనేయులు , మంద శ్రీనివాస్, దిద్ది నరసింహులు, బోయన్న గారి శ్రీనివాస్, పెండ్యాల శ్రీనివాస్, శ్రీధర్, నరేష్, బాలయ్య, రాజిరెడ్డి, బాబు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మే డే సంబరాలు

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా గురువారం తాడికల్ కొత్తగట్టు మొలంగూర్ గద్దపాక వివిధ గ్రామాలతో పాటు మండలం కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి మర్రి వెంకటస్వామి హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కార్మిక చట్టాలను సగానికి సగం తొలగిస్తూ ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు అమలు పరిచేందుకు కార్మిక వ్యతిరేక నిర్ణయాలు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాబోయే రోజులలో కార్మికులను దిగజార్చే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని, అందుకు మన పోరాటమే ఆయుధ మని రాబోయే రోజుల్లో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ వర్క్స్ యూనియన్ సంఘం జిల్లా కార్యదర్శి రేగుల కుమార్ ఉపాధ్యక్షులు కన్నం సదానందం మేకల పరమేష్ మూర్తుల శ్రీనివాస్ గోదారి లక్ష్మణ్ పిట్టల రామస్వామి రమేష్ బొజ్జ కొమురయ్య కన్నయ్య బొజ్జ ఐలయ్య ఆరేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో అత్యుత్తమ మహిళా కళాశాలగా అల్ఫోర్స్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

ఢిల్లీలోని ఆసియా టుడే మీడియా సంస్థ నిర్వహించిన "ప్రపంచ విద్యా సమ్మిట్ 2025" కార్యక్రమంలో, "తెలంగాణలో ఉత్తమ మహిళా డిగ్రీ కళాశాల"గా అల్ఫోర్స్ ను గుర్తించి, అవార్డుతో గౌరవించింది. ఏప్రిల్ 30, 2025న న్యూఢిల్లీలోని హోటల్ ది పార్క్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర జలశక్తి సహాయ మంత్రి భూషణ్ చౌదరి, భారత ప్రభుత్వం ఫిజీ కమిషన్ కౌన్సెలర్ నీలేష్ కుమార్, ఢిల్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ లు హాజరయ్యారు. వారిచేతుల మీదుగా కరీంనగర్ అల్ఫోర్స్ కళాశాల కరెస్పాండెంట్ పూటుకూరి రవీందర్ రెడ్డి ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, కరీంనగర్ విద్యా రంగంలో అఖండ ప్రతిష్ఠను సంపాదించుకుంటూ, మరో గౌరవాన్ని తన ఖాతాలో వేసుకుందని తెలిపారు. తెలంగాణ తరపున తమ కళాశాల కు అవార్డు రావడం గర్వంగా ఉందని ప్రకటించారు. అల్ఫోర్స్ మహిళా కళాశాల ఇది కేవలం ఒక విద్యాసంస్థ కాదు, ఇది విద్యార్థినుల సర్వోత్తమ వికాసానికి వేదిక అని అన్నారు. గడచిన సంవత్సరాల్లో విద్య, నైపుణ్యం, శాస్త్రీయ దృష్టి, నైతిక విలువలు, ప్రాంగణ నియమాకాలు, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, విద్యార్థి అధ్యాపకుల నిష్పత్తి కళాశాల సాధించిన ప్రగతిని పరిగణలోకి తీసుకొని ఇవన్నీ విద్యార్థులకు అందించడంలో కళాశాల ముందంజలో ఉందన్నారు. ఏసియా టుడే మీడియా సంస్థ జాతీయ స్థాయిలో ఉత్తమ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల గా గుర్తించి అవార్డు ప్రకటించారని తెలిపారు. అనేక రాష్ట్రీయ, అంతర్రాష్ట్రీయ పురస్కారాలను అందుకుంటూ,



ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోందన్నారు. ఈ గుర్తింపు మరింత బాధ్యతను కలిగిస్తుందన్నారు. భవిష్యత్ లో మహిళా విద్యా వికాసానికి మరింత సమర్థంగా సేవలందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ విజయం సాధించడం పట్ల ప్రిన్సిపాల్, అధ్యాపకబృందం, విద్యార్థులు రవీందర్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆర్జీ 2 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లో, యూనియన్ ఆఫీస్, కెకె నగర్, షాపింగ్ కాంప్లెక్స్ ఏరియా, షిర్కె బస్టాండ్, సంతోష్ నగర్, పోతనకాలనీల్లో ఎర్ర జెండాలను బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, నాయకులు ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించే ప్రయత్నాలు చేస్తూ మళ్ళీ కార్మికులను వెట్టిచాకిరి చేసే విధంగా మార్చాలని చూస్తుందని, దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా మే 20న తలపెట్టిన టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ప్రకాష్, శ్యాంసన్, సాంబ శివ రావు, అన్నారావు, బుర్ర తిరుపతి, ఆవునూరి రవి కుమార్, మామిడి మహేందర్, కొంద్ర సత్యనారాయణ, పుల్లయ్య, చొప్పరి శంకర్ తదితరులున్నారు.

# నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



నల్లబ్యాడ్జీలతో జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది గురువారం విధులకు హాజరయ్యారు. విధి నిర్వహణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. అన్న ప్రసన్న గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించి అన్ రిజిస్టర్డ్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్‌ను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుండగా, విధులకు అడ్డుపడడం, వారిపైనే యాజమాన్యం వారి ఉద్యోగులచే కేసు పెట్టించడం సమంజసం కాదని, ఈ సంఘటనను ఖండిస్తూ జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో సీనియర్ డాక్టర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి వారి సంఘీభావం తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే అధికారులకు సహకరించాలని కోరారు.

# శ్రమశక్తి అవార్డు అందుకున్న సింగరేణి ఉద్యోగి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందజేసే శ్రమశక్తి అవార్డులలో భాగంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సింగరేణి ఉద్యోగి అరగంటి కృష్ణను శ్రమశక్తి అవార్డుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్కరించారు. గురువారం హైదరాబాదులో జరిగిన శ్రమశక్తి అవార్డు ప్రధాన ఉత్సవంలో సింగరేణిలో గత మూడు దశాబ్దాలు 35 ఏళ్లుగా విధులు నిర్వహిస్తూ సింగరేణి అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించిన జీడికే ఓసిపి5 లో ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తూ ఐఎన్టియుసి కేంద్ర నాయకుడిగా కొనసాగుతున్నఅరగంటి కృష్ణకు ముఖ్యమంత్రి చేతులమీదుగా శ్రమశక్తి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అరగంట కృష్ణను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, హర్కర వేణుగోపాల్, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కాగా అరగంట కృష్ణకు శ్రమశక్తి అవార్డు రావడం పట్ల వలువురు ప్రజా ప్రతినిధులు కార్మిక సంఘం నాయకులు అభినందించారు.



# పదో తరగతిలో పెరిగిన ఉత్తీర్ణత శాతం

**ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం 96.69**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో ఈ ఏడాది పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగింది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గత సంవత్సరం కంటే 1.79 శాతం అధికంగా నమోదయింది. జిల్లా విద్యాధికారి కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం ఈ ఏడాది ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కలిపి మొత్తం 12,508 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 12245 మంది ఉత్తీర్ణత సాధించారు. 263 మంది ఫెయిలయ్యారు. ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం 97.89 గా ఉంది. గత ఏడాది 431 మంది ఫెయిల్ అవ్వగా 96.56 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఈసారి అధికంగా ఉంది. ఈ ఏడాది 6200 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి పరీక్ష రాయగా 5995 మంది ఉత్తీర్ణత సాధించారు. 205 మంది ఫెయిలయ్యారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 96.69 నమోదయింది. గత ఏడాది 325 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఫెయిల్ అవ్వగా ఉత్తీర్ణత శాతం 94.90గా ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 1.79 అధిక శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు..

# ఆపద్బాంధు ముఖ్యమంత్రి సహాయనిధి

**సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడ్డవారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపద్బంధుగా ఉపయోగపడుతుందన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన వారిలో జడగల సాయిప్రియా, బిజిలీ సౌజన్య, తప్పట్ల అనిత, ఖాసీమ్ బీ, శామీ సుల్తానా, ఫారహీన్, షాజియా, కర్రె అమన్, తప్పట్ల లచ్చయ్య, దొమ్మాటి రాజయ్య, దాసరి రాజు, పెనుకుల సాయికిరణ్, సైద్ జహీర్ అహ్మద్, కొంకటి మహేష్, నిమ్మల శ్రీనివాస్, మీస రాజేశ్వరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అస్తపురం రమేష్, షెహన్నా, మాసూమ్ ఖాన్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ తాహసిల్దార్‌గా విజయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు మండల తాహసిల్దార్ గా కే. విజయ్ కుమార్ నూతన బాధ్యతలు గురువారం స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాహ సిల్దార్ రాజేశ్వరి రామడుగు మండలకు బదిలీపై వెళ్లారు. తిమ్మాపూర్ మండలం తాహ సిల్దార్‌గా పని చేసిన విజయ్ కుమార్ బదిలీలో భాగంగా మానకొండూర్ కు వచ్చి బాధ్యతలు చేపట్టారు. మండల ప్రజలు, రైతుల కు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం తమవంతుగా సేవలందిస్తామని, తాహసిల్దార్ విజయ్ కుమార్ అన్నారు. ముందుగా మానకొండూరుకు విచ్చిన తాహసిల్దార్ విజయ్ కుమార్ కు నయాబ్ తాహసిల్దార్ సమ్మయ్య, సిబ్బంది ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# బెంచీల వితరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

లయన్స్ క్లబ్ రామగుండం చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కన్నాల గ్రామ ఎల్లమ్మ గుడికి గురువారం రెండు బెంచీలను, ఆంజనేయ స్వామి ఆలయానికి రెండు బెంచీలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లికార్జున్, గోవర్ధన్ రెడ్డి, మనోజ్ కుమార్ అగర్వాల్, లయన్ శంకర్‌లకు మాజీ ఎంపిటిసి డాక్టర్ దేవీ లక్ష్మి నర్సయ్య, గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

-సప్లమెంటరీలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

-కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి సప్లమెంటరీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మండల విద్యాధికారులను ఆదేశించారు. పదవ తరగతి ఫలితాలు, విద్యాశాఖలో భవిష్యత్తు కార్యాచరణ పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల విద్యాధికారులతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన 6,200 మంది విద్యార్థుల్లో 5995 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫెయిల్ అయిన 205 మంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వచ్చే నెలలో జరగనున్న సప్లిమెంటరీ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత



సాధించేలా శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అదేవిధంగా 2015 నుండి ఇప్పటివరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా ఫెయిల్ అయిన విద్యార్థుల డాటా సేకరించాలన్నారు. ఇప్పటివరకు ఉత్తీర్ణత సాధించలేని, పరీక్ష ఫీజు చెల్లించకుండా ఉండిపోయిన వారి వివరాలు సేకరించి వారందరితో పరీక్ష ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. ఫెయిల్ అయిన సబ్జెక్టుల్లో ప్రాక్టీస్ చేయించి వారంతా రానున్న సప్లమెంటరీలో పాస్ అయ్యేలా, ఉన్నత చదువు కొనసాగించేందుకు అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. ఈ ఏడాది పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 96.69 శాతం మంది ఉత్తీర్ణత సాధించిన విషయాన్ని వారికి తెలియజేయాలని అన్నారు. మండల విద్యాధికారులు అన్ని పాఠశాలలను సందర్శించి అక్కడ కావలసిన సౌకర్యాల నివేదికను సమర్పించాలని అన్నాను. విద్యార్థులు తక్కువ, ఎక్కువ ఉన్న పాఠశాలలను గుర్తించి ఫర్నిచర్ సర్దుబాటు చేయాలని సూచించారు. ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీలు భవిత కేంద్రాలను తక్కువ విద్యార్థులు ఉండి గదులు ఖాళీగా ఉన్న పాఠశాలలోకి మార్చాలని ఆదేశించారు. వీలైనన్ని అంగన్వాడీలను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. భవిత కేంద్రాల ఆధునీకీకరణ పనులను, సమ్మర్ క్యాంపులను పర్యవేక్షించాలని ఎంఈఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్ ఆంజనేయులు, డిసిడిఓ కృపారాణి, సిడిపిఓ

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రజలకు చేయూత...

-ప్రజా సేవకే పునరంకితం

-డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



ప్రజాజీవితలో కొనసాగుతున్నంత వరకూ ప్రజలకు సేవకు పాటుపడుతూనే ఉంటానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రజల చెంతకు వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించాలనే తలంపుతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజా సేవకు పునరంకితమవుతానని పునరుద్ఘాటించారు. ఇది ఆరంభ శూరత్వం ఎంతమాత్రం కాబోదని తేల్చి చెప్పారు. ప్రజా సేవ చేయమని ప్రజలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, వారి సేవలోనే తరిస్తానని, ఎమ్మెల్యే అంటే ఎంజాయ్ చేయడం కాదని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. సమస్యలు చెప్పుకోవడానికి వ్యయ ప్రయాసలకోర్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఇక ముందు ఉండబోదన్నారు. వారానికి మూడు రోజులపాటు అధికారుల బృందంతో ఆయా గ్రామాల ప్రజల వద్దకు వెళతామని, అధికారుల సమక్షంలోని వారి సమస్య తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. క్యాంపు కార్యాలయం చుట్టూ తిరడం వల్ల ఇబ్బందులు పడుతున్న వారికే కాకుండా అసలే క్యాంపు కార్యాలయానికి రాలేని ప్రజలకు, నిరుపేదలకు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం వారి చింతలు తీరుస్తుందనే ధీమా ఆయన వ్యక్తం చేశారు. గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబా ఫూల్ గురుకుల పాఠశాల దుస్థితిపై ఓ యువకుడు, చావుబతుకుల్లో ఉన్న తండ్రిని బతికించుకునేందుకు ఎల్వోసీ ఇప్పించమని ఓ తనయుడు పంపించిన మెస్సేజీలే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం రూపకల్పనకు ప్రేరణ నిచ్చాయని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమస్యల సత్వర పరిష్కారానికి సాంకేతికతను జోడిస్తామని ఆయన చెప్పారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి అక్కడే సమస్యలు పరిష్కరించడం గొప్ప కార్యమని పేర్కొన్నారు. వినూత్నమైన ఈ కార్యక్రమం ద్వారా 90శాతం మేరకు సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల మధ్యనే సమస్యలు పరిష్కరిస్తున్నందున ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి అవకాశాలు మెండుగా ఉన్న ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఇతర ఎమ్మెల్యేలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి యాప్ లో ద్వారా నమోదైన ప్రతి సమస్యపై స్పందిస్తూ పక్కాగా వాటి పరిష్కారానికి పాటుపడతామన్నారు. యాప్ ద్వారా నమోదైన సమస్యలను కేటగిరి వారీగా విభజించి పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు సేవ చేయడం తమకు కొత్తేమీ కాదని, అప్పుడూ చేశామని, ఇప్పుడూ చేస్తూనే ఉంటామని, ప్రజల మధ్యనే ఉంటూ వారి కోసం సదా పని చేస్తూనే ఉంటామని ఆమె పేర్కొన్నారు. గతంలో గడప గడపకు కవ్వంపల్లి, పల్లె పల్లెకు కవ్వంపల్లి కార్యక్రమాల ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రజలకు చేరువగా, ఇతర పార్టీల వారు తమ కార్యక్రమాలను అనుసరిస్తూ వేరే పేర్లతో ప్రజల ముందుకు వెళ్లారని, ఇప్పుడు కూడా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని కూడా ఆదర్శంగా తీసుకుని అనుకరించే అవకాశం లేకపోలేదని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు. అధికారు హాజరు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రారంభ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధి కారులు హాజరయ్యారు. అధికారుల బృందంలో తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, గృహనిర్మాణశాఖ డీఈ గంగాధర్, పంచాయతీ రాజ్ డీఈఈ మంజులత భార్గవి, ఏఈ సురేందర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మోనిక, మండల పంచాయతీ అధికారి సురేందర్, ఏపీవో రాజు, డెప్యూటీ తహసీల్దార్ రాకేశ్, పశువైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ కార్తీక్, ఏవోలు సురేందర్ తదితరులు ఉన్నారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, మానకొండూర్, బెజ్జంకి ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మరి ఓదెల యాదవ్ పులి కృష్ణ, ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పొన్నాల చిరంజీవి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, సిరిగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, ఎస్. కొండల్ రావు, డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేశ్, మాచర్ల అంజయ్య, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, కనకం అశోక్, మడుపు ప్రేమ్ కుమార్, మాడ తిరుపతిరెడ్డి, సాయిరి దేవయ్య, నాంపల్లి తిరుపతి, మొలంగూరు సదానందం పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కరీంనగర్ వసుధ కన్వెన్షన్ లో జరిగిన కరీంనగర్ జిల్లాబి ఆర్ ఎస్ వి కోఆర్డినేటర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్. ప్రవళిక గారి వివాహానికి మాజీ మంత్రి వర్యులు గోడిశెల రాజేశం గౌడ్ మాజీ జెడ్పి చైర్మన్ తుల ఉమా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది వారితో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు

# కరీంనగర్ వార్త

## విద్యుత్ శాఖ అధికారుల వ్యవసాయ పొలంబాట

చిగురుమామిడి, ప్రభాత వార్త:



రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు బుధవారం రోజున విద్యుత్ అధికారులు చిగురుమామిడి మండలం లోని ముధిమాణిక్యం గ్రామంలో పొలం బాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఈ ఉపేందర్, ఏ ఇ ప్రకాశం తో పాటుగా క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొని వ్యవసాయ క్షేత్రాల్లో జరుగుతున్న విద్యుత్ ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. రైతుల సమస్యలను తెలుసుకొని, తక్షణ పరిష్కార మార్గాలు తెలియజేశారు. వ్యవసాయ మోటార్ల వద్ద కెపాసిటర్లు వాడడం వల్ల వచ్చే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రైతులందరూ తప్పనిసరిగా కెపాసిటర్ లను బిగించుకొని సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, విద్యుత్ పొదుపు లబ్ది పొందాలని సూచించారు. మండలం లోని పీచుపల్లి గ్రామంలో గతం లో విద్యుత్ కేపాసిటర్ల బిగింపు, ఉపయోగాలపై అవగాహన కల్పించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎంపీ వినోద్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోదావరిఖని పట్టణానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త వేల్పుల ఓదెలును గురువారం రెనే హాస్పిటల్ లో మాజీ ఎం.పీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ పరామర్శించారు. ఓదేలుకు ధైర్యం చెప్పి, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇటీవల ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ ఎస్ భారీ బహిరంగ సభకు హాజరై తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓదెలు గాయపడటం జరిగింది.

## నూతన తహసిల్దార్‌గా రమేష్ బాబు బాధ్యతల స్వీకరణ

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండల తహసిల్దార్ గట్ల రమేష్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. జమ్మికుంట తహసిల్దార్‌గా విధులు నిర్వహించిన గట్ల రమేష్ బాబును శంకరపట్నం మండల నూతన తహసిల్దార్ గా, బాధ్యతలు స్వీకరించారు. గత తహసిల్దార్ భక్తుల భాస్కర్ ను హుజురాబాద్ ఆర్డిఓ కార్యాలయానికి ఉన్నతాధికారులు బదిలీ చేశారు. నూతన తహసిల్దార్ రమేష్ బాబుకు ఆర్ ఐ లు ప్రత్యూష, బాలకృష్ణ, కార్యాలయం సిబ్బంది. పుష్పవిత్యం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఘనంగా మేడే వేడుకలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

చైతన్యం, తెగింపుతో కూడిన నిరంతర పోరాటం వల్లనే కార్మికుల హక్కులు చేకూరుతాయని, ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలంలోని గ్రామగ్రామన మేడే వేడుకలు సిఐటియు, ఏఐటియూసి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కార్మికులు, ఉద్యోగులు ఎర్రజెండాలను ఎగురవేశారు. కార్మికులు తమ హక్కుల సాధన కోసం అమెరికాలోని చికాగో నగరంలో జరిపిన ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ ఎందరో కార్మికుల హక్కుల కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని, వారి పోరాటం ఫలితం గానే మేడే కార్మికుల పండుగ దినమని తెలిపారు. వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, బానిసత్వానికి వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధన కోసం చికాగోలో జరిపిన ఉద్యమ స్ఫూర్తితో నేడు బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికుల రక్తంతో తడిచిన ఎర్రజెండాను అవమానిస్తే చూస్తూ ఊరుకోమని, కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ఎవరైనా ఎర్రజెండాను ఎగరవేయాల్సిందేనని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల కార్మికులు జరుపుకునే ఏకైక పండుగ కార్మిక దినోత్సవమేనని అన్నారు. ముందుగా జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పింగిలి రమేష్, గుంటి సామ్రాజ్యం, కందాల తిరుపతి, హామాలీ, దాడువాయి, ఆడకూలీలు, ఎఫ్‌సిఐ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, భవన నిర్మాణా కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తిపన్ను వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీ ప్రథమ స్థానం..

### మున్సిపల్ అభివృద్ధికై.. మూడు కోట్ల నిధులు మంజూరు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

ప్రభుత్వ అధికారులు తన వృత్తిని, సామాజిక బాధ్యతగా గుర్తించి, పట్టుదలతో పనిచేస్తే.. చెట్టెక్కిన వారికి పట్టుకొమ్మ ఖచ్చితంగా దోరుకుతుంది. అక్షరాలు ఇక్కడ అదే జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 151మున్సిపాలిటీలు ఉండగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను గడిచిన నెల రోజుల్లో జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ తన సిబ్బందిని చైతన్యవంతులను చేసి, రాష్ట్ర ప్రభుత్వం ఇంటి యజమానులకు ఆస్తిపన్ను చెల్లింపులో 5శాతం రిబేట్ ఇస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, మున్సిపాలిటీ సిబ్బందిని 30రోజుల్లో 30వార్డులను సుడిగాలిలా చుట్టేయడంతో వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో సంవత్సరానికి మూడు కోట్ల 45లక్షల రూపాయల ఆస్తి పన్ను వసూళ్ల కావల్సి ఉండగా, ఏప్రిల్ నెలలో ఒక కోటి 89లక్షల రూపాయలు ఆస్తిపన్ను వసూలు చేసి, రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల కంటే ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 13 కార్పొరేషన్‌లతో కలుపుకుని 151 మున్సిపాలిటీలలో జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తిపన్ను వసూలు చేయడంలో చరిత్ర తిరగరాసింది. గడిచిన నెల రోజులలో ఎన్నడు ఏ మున్సిపాలిటీ వసూలు చేయని ఆస్తిపన్ను ఒక్క జమ్మికుంట మున్సిపాలిటీ వసూలు చేసిందని, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వర్తక, వ్యాపారులు స్వయంగా ఫోన్ చేసి జమ్మికుంట మున్సిపాలిటీ తెలంగాణలో టాప్‌లో ఉందని తెలుసుకుని ఆస్తిపన్ను చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని తెలపడం సంతోషకరమన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో నూటికి నూరు ఆస్తిపన్ను వసూలు చేసి మొదటి స్థానం సాదించగా, అదే తరహాలో 5శాతం రిబేట్‌లో సైతం జమ్మికుంట మున్సిపాలిటీ ఏకైక 55.5 శాతం ఆస్తిపన్ను వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, వ్యాపార వర్గాలకు ఆస్తిపన్ను వసూలు చేయడంలో ఆర్ఐ, ఆర్వో, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు మచ్చిక చేసుకుని, 5శాతం రిబేట్‌లో ఆస్తిపన్ను చెల్తిస్తే వచ్చే లాభాల గురించి క్లుప్తంగా వివరించి, వారితో ఆస్తిపన్ను చెల్లించారన్నారు. ఆస్తిపన్ను వసూళ్లలో మొదటి స్థానం సాదించినందుకు గాను రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు కమీషనర్ అయాజ్‌కు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారని, నేడు హైద్రాబాద్‌లోని రాష్ట్ర మున్సిపల్ శాఖ కార్యాలయానికి వచ్చి ఆస్తిపన్నులో మొదటి స్థానం వచ్చినందుకు గాను 3కోట్ల నిధుల మంజూరు చేసినట్లు వాటి ప్రోసిడింగ్ తీసుకోవాలని తెలిపారన్నారు. ఆస్తిపన్ను వసూళ్లలో మొదటి స్థానం రావడానికి కృషి చేసిన ప్రజలు, ప్రజా ప్రతినిధులకు, మాజీ పాలకవర్గ సభ్యులకు, మున్సిపల్ సిబ్బందికి, వ్యాపార, వాణిజ్య సంస్థల వారికి ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్ఐ భాస్కర్, ఏఈ నరేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.




## ఆర్టీసీ డిపో జేఏసీ చైర్మన్ గా టిఎస్ సింగ్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హుజురాబాద్ ఆర్టీసీ బస్సు డిపో జేఏసీ కమిటీ చైర్మన్ గా టీఎంయూ నాయకులు టిఎస్ సింగ్ ను ఏకగ్రీవంగా కార్మికులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నాయకులు జి. శ్రీనివాస్, కన్వీనర్ గా సాదుల కిషోర్, కో కన్వీనర్లుగా వి. ప్రభాకర్, జి. రమేష్, వి. రాములు, సిహెచ్ రమేష్, సలహాదారులుగా ఎం. రవీందర్, ఏవి రాజాం, కే. ఆంజనేయులు, సిహెచ్ సారయ్య, వి. భద్రయ్య, పి.ఎల్ రావు, టి. శ్రీనివాస్, కేసి ఫణి, పి. రజిత, ఎన్. సురేఖ, వనిజా రెడ్డి, ఆర్. వసంత, హెచ్. సునీత, పి. స్రవంతి, జి. శ్రీనివాస్, సమ్మిరెడ్డి, వి. శ్రీనివాస్, ఎస్. ఐలయ్య, ఎస్. సంపత్, పి. సమ్మిరెడ్డి, డి. ఐలయ్య, కె. ప్రభాకర్, వైయస్ బాబు, టి. మహేష్, ఎస్. సంధ్య, బి. వేణు, లలిత, సుమలత తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ సింగ్ మాట్లాడుతూ ఈనెల 7న జరపతలపెట్టిన ఆర్టీసీ సమ్మెను కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## ఉప్పల్ లో సమ్మర్ క్యాంపు ప్రారంభం

### -- మండల విద్యాధికారి కె. శ్రీధర్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉప్పల్ లో మండల విద్యాధికారి కె. శ్రీధర్ సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. ఈ క్యాంపు 6వ తరగతి నుండి 9వ తరగతి చదివే విద్యార్థులకు ఉపయోగకరమైన నైపుణ్యాలను నేర్పడానికి ఉద్దేశించబడింది. క్యాంపులోని కార్యక్రమాలు కమ్యూనికేషన్ స్కిల్స్, కాలిగ్రాఫీ, ఇండోర్ గేమ్స్, బేసిక్ మ్యాథ్స్, మోరల్ ఎడ్యుకేషన్, ఆర్ట్, క్రాఫ్ట్ వంటి అంశాలతో కూడిన నైపుణ్యాల చేత మెలకువలు నేర్పుటకై రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం. ఇట్టి కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ ఉప్పల్ ప్రిన్సిపాల్ వాణి, జడ్పిహెచ్ఎస్ బాయ్స్ ప్రిన్సిపాల్ నిర్మల, ఏపిపిసి నద్దుమారి రాణి, గ్రామపెద్దలు ఎర్రబెల్లి సంపత్ రావు, ర్యాకం శ్రీనివాస్, ప్రసాద్, యూత్ అధ్యక్షులు సత్యపాల్, రాణాప్రతాప్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. సిఆర్పి సుభాష్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఉప్పల్, ఉప్పరపల్లి, దేశ రాజుపల్లి, గ్రామాల నుండి విద్యారులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష స్పందన కనబరిచారు. ఈ సమ్మర్ క్యాంప్ మే ఒకటి నుండి మే 15వ తారీకు వరకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు రోజూ మూడు గంటలు ఇట్టి సమ్మర్ క్యాంపు కొనసాగుతుందని తెలిపారు.



# హుజూరాబాద్ వార్త



## ఘనంగా మే డే వేడుకలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ప్రపంచ కార్మికుల 139వ ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం హుజురాబాద్ లో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్మిక సంఘాల నాయకులు అరుణ పతాకాన్ని ఎగురవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు, హమాలీలు, గ్రామపంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు మే డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయ సమీపంలో, పోస్ట్ ఆఫీస్ ఆవరణలో, ఎల్ఐసి కార్యాలయంలో, ఆటో స్టాండ్ వద్ద, బస్టాండ్ వద్ద, బస్ డిపోలో, వివిధ మిల్లుల వద్ద, ఆటో స్టాండ్ ల వద్ద, ఏరియా ఆసుపత్రి వద్ద, కార్మిక సంఘాల నాయకులు అరుణ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన దృష్టి పెట్టాలని పలువురు కార్మిక సంఘాల నాయకులు కోరారు. కార్మికుల ఐక్యంగా ఉంటే కార్మికుల సమస్యలు తీరడం సులభం అవుతుందని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా ఉందని, ఈనెల 7 నుండి సమ్మెకు సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల శంకర్, ఆర్టీసీ కార్మిక సంఘ నాయకులు టిఎస్ సింగ్, జి. శ్రీనివాస్, జి. శ్రీనివాస్, సాదుల కిషోర్, వేల్పుల ప్రభాకర్, రమేష్, కుడికాల అశోక్ బాబు, వి. రాములు, సిహెచ్ రమేష్, తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు యు. మహేందర్, జక్కు రజినీకాంత్, గోపి, కిషన్, తిరుపతి, హరీష్, వేణు, ఎండి. అజ్జు, సులోచన, సరోజన, రౌతు సుధాకర్, అనిల్, దాట్ల రత్నాకర్, సారయ్య, రాజేందర్, రాచేపల్లి శంకర్ లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సంగెం ఐలయ్య కుమారుని వివాహానికి గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు పాల కిషన్, కుమారస్వామి, ముక్క రమేష్, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## కరెంట్ షాట్ సర్క్యూట్ తో ఆయిల్ ఫామ్, వరి దగ్ధం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని ఘన్ముక్కుల గ్రామానికి చెందిన నందికొండ మాధవ రెడ్డి కి చెందిన మూడు ఎకరాల ఆయిల్ ఫామ్ తోట, స్పింకర్లు, పైపులు అదేవిధంగా అదే గ్రామానికి చెందిన నందికొండ మల్లారెడ్డి కి చెందిన నాలుగు ఎకరాల వరి గురువారం విద్యుత్ షాట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



పారిశ్రామిక ప్రాంతం గోదావరిఖనిలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాల యంతోపాటు సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని గనులపై యూనియన్ సీనియర్ ఉపాధ్యక్షులు నూనె కొమురయ్య మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెల్పూరి సతీష్, ఇందూరు సత్యనారాయణ, మధుంపల్లి రాజేశం, దూట శేషగిరి, రొడ్డ సంపత్, వాసర్ల జోసెఫ్, బొగ్గుల సాయి కృష్ణ, తిరుపతి, అడ్డగట్ల గోపి, దిడ్డి లక్ష్మణ్ తదితరులున్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్జీ 1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లు, ఓసిపి 5, గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం నాయకులు జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా గోదావరిఖని భాస్కర్ రావు భవన్ నుంచి రీగల్ షూమార్ట్ వరకు 139 మీటర్ల మేడే పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, బోగ సతీష్, కె.శ్రీనివాస రావు, సిద్ధమల్ల రాజు, సిర మల్లికార్జున్, ఎం.చక్రపాణి, దొంత సాయన్న, పెర్క మహేందర్, గండి ప్రసాద్, సోహెల్, చెప్యాల భాస్కర్, మానాల శ్రీనివాస్ తదితరులున్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని సిఎస్‌పి 1, జికెొ 1, 3, జిడికె 2, 2ఎ, జిడికె 11 గనులు, ఓసిపి 5 ప్రాజెక్ట్, ఏరియా వర్క్ షాప్, సిఐటియు కార్యాలయం, రమేష్ నగర్‌లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్, తోట నరహరి రావు, ఆసరి మహేష్, సిహెచ్.వేణుగోపాల్ రెడ్డి, ఎస్‌కె గౌస్, వంగల రాములు, పి.శ్రీనివాస రావు, ఎం.రాజేశ్వర రావు, దాసరి సురేష్‌తోపాటు తదితరులున్నారు. సిఐటియు ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని సూర్య నగర్, కల్యాణ్ నగర్, ఓల్డ్ అశోక్ థియేటర్ లేబర్ అడ్డా, ప్రభుత్వ ఆసుపత్రి, తదితర కార్మిక అడ్డాల వద్ద యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమార స్వామి మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.సారయ్య, కొమరయ్య, నర్సయ్య, ఉపేందర్, రాజు, నాగమణి, నరహరి రావు, కృష్ణ, శ్రీనివాస్, రాజన్న, మల్లేష్, శివ, సతీష్, కుమార్, రాంబాబు, గణేష్, కిరణ్, రమేష్, మల్లక్క, రవి తదితరులు పాల్గొన్నారు. టిఎన్‌టియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ, జిఎం కాలనీలో నాయకులు కోటగిరి పాపయ్య, 1వ గనిపై పెద్దపల్లి సత్యనారాయణ, 2వ గనిపై చిటికెల రాజలింగు, ఓసిపి 5లో సంగం రాజు, ఆర్జీ 2 కార్యాలయంలో చెవ్వ మల్లయ్యలు మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండబోయిన ఓదెలు, మాటూరు శంకర్, ఎండి.వాజీద్, బొబ్బిలి మల్లయ్య, రాజేందర్, వడ్డేపల్లి నారాయణ, నర్సయ్య తదితరులున్నారు. ఎన్టీపీసీ రెండవ డివిజన్ భగత్‌సింగ్ నగర్ (ఇందిరమ్మ కాలనీ)లో సిపిఎం జెండాను కమిటీ అధ్యక్షులు ముత్తనూరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.రామా చారి, ముత్తనూరు సంపత్, మార్త సంపత్, రాజయ్య, శ్రీనివాస్, సాంబయ్య లింగయ్య, అలీం బేగ్, సబ్బని మాధవి, రవి సారమ్మ, ఎడ్ల పద్మ పాల్గొన్నారు.





## విద్యుత్ కార్మికులను సన్మానించిన మిట్టపల్లి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని విద్యుత్ కార్మికులను బిజెపి జిల్లా నాయకుడు, సామాజికవేత్త, కాంట్రాక్టర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు ప్రజలకు గృహ వినియోగ దారులకు విద్యుత్ ను అందించేందుకు నిరంతరం రాత్రి, పగలు తేడా లేకుండా పని చేస్తారని, ఆక్సిజన్ తరువాత అతి ముఖ్య మైనది విద్యుత్ అని విద్యుత్ నిరంతరాయంలో పనిచేస్తున్న కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని శ్రమ దోపిడీకి గురి కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ కార్మికులు ఉండే ఫ్యూజ్ ఆఫ్ కాల్ ను సందర్శించిన ప్రవీణ్ రేకుల షెడ్డులోనే వేడిని చూసి వెంటనే కార్మికుల సౌకర్యార్థం కొరకు ఫ్యాను ను ఉచితంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో లయన్ ఇన్స్పెక్టర్ కాంపల్లి సుధాకర్, లైన్మెన్ కొంగుల లక్ష్మణ్ , అసిస్టెంట్ లైన్మెన్ కొలిడినేష్ , ఒడ్నాల రమేష్ , నాంపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు కార్మిక చట్టాలను వినియోగించుకోవాలి

### జడ్జి దుర్గం గణేష్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

కార్మికులకు ప్రతి ఒక్కరు కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం కొరకు మండల న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించాలని, ప్రజలకు న్యాయ సహాయం అందించేందుకు మండల న్యాయసేవాధికార సంస్థ ముందుం టుందని అన్నారు. ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మండల న్యాయ సేవాదికార సంస్థ పనిచేస్తుందని అన్నారు. ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సంద ర్భంగా పలువురు న్యాయవాదులు ప్రజలకు కార్మిక చట్టాల గురించి వివరించారు. అనంతరం మేడే సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మున్సిపల్ కార్మికులను శాలువాలతో ఘనంగా



సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మేకల తిరుపతి రెడ్డి, బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు, నేరెళ్ల శంకరయ్య, మాదారి ఆంజనేయులు, చీకటి సంతోష్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, వొడ్నాల రవీందర్, అవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్ , మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## రామగుండం, అంతర్గాం మండలాల్లో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

అంతర్గాం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మండల కన్వీనర్



తోడూరు శ్రీనివాస్, తమ్మినవేన శంకర్, ఎంపిడిఓ ఆఫీస్ వద్ద జిపి యూనియన్ మండల కార్యదర్శి సురేష్, గోలివాడలో పోచం, బ్రహ్మణపల్లిలో బిల్డింగ్ యూనియన్ నాయకులు కండె శ్రీనివాస్, పొట్యాలలో విజయలక్ష్మి జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆడారి నర్సింగ రావు, తోడూరు శ్రీనివాస్, సురేష్, దంతుల పోచం, తమ్మినవేణి శంకర్, కండె శ్రీనివాస్, చిత్తారి మల్లేష్, విజయలక్ష్మి, కండి శంకర్ తదితరులున్నారు. సిఐటియు ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కుందనపల్లి ఐటిసిఎల్ డిపో వద్ద పి.రవీందర్, హెచ్‌పిసిఎల్ డిపో వద్ద ఎ.అశోక్, రామగుండం రైల్వే డిపో వద్ద రైల్వే కాంట్రాక్టు కార్మికుల సంఘం కోశాధికారి కె.తిరుపతి, హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మామిడి సతీష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ వద్ద అధ్యక్షుడు గుండు కనకయ్యలు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, గుండు కనకయ్య, గౌరక్కగారి శ్రీనివాస్, వై.సత్యనారాయణ, రైల్వే నాయకులు ఎస్‌డి.యాసిన్, అమృత, సంతోష్, హమాలీ సంఘం నాయకులు మార్త పోచం, డి.కృష్ణ, ఆయిల్ సెక్టార్ నాయకులు సత్యం, రమేష్, రాములు, అంకమ్మ, రాజు, భగవంతు, గట్టు భీమయ్య తదితరులున్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేదాజ్ఞల కొనసాగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో
(గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, అదేవిధంగా చిన్నపిల్లలు, వఋద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను 01.05.2025 నుంచి 01.06.2025 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం కూడా ఉందని తెలిపారు. బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లం ఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చ రించారు. కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు... రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ) నుంచి (ఎఫ్) మరియు 22 (2) (ఎ) అండ్ (బి), అండ్ 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది మే 01, 2025 ఉదయం 6 గంటల నుంచి జూన్ 01, 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని సిపి ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని, బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సిపి సూచించారు.

## 25కిలోల బియ్యం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని గౌతమ్ నగర్‌లో నివాసముండే నిరుపేద మల్లమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో గడవేన సదానంద సునీత దంపతుల పెళ్లి రోజు సందర్భంగా 25 కేజీల బియ్యం అందజేశారు. దాతలు ఇంకా ఎవరైనా ఉంటే సహాయ సహకారాలు అందించాలని సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్, వేముల రమేష్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తూము నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మే డే వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో గురువారం హమాలీ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో,ఐకెపి సెంటర్ వద్ద జెండా ఆవిష్కరించి ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హమాలి సంఘ కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేయాలి

**సిఐటియు నాయకులు గంగిపల్లి కుమార్**

చొప్పదండి ప్రభాతవార్త:



కార్మిక వ్యతిరేక చట్టాలపై ప్రతి కార్మికుడు పోరాటం చేయాలని సిఐటియు సీనియర్ నాయకులు గంగిపల్లి కుమార్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మేడే సందర్భంగా జెండా ఎగురవేసి ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. చికాగో అమర వీరుల స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేస్తేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. పూర్వకాలంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోట్లు తీసుకొని వచ్చారనికార్మికులను దీని వలన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుం దన్నారు.బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మార్చిందని దీనివలన కార్మికుల పొట్ట కొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పీఎఫ్ పనికి భద్రత గుర్తింపు కార్డు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 20న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని ప్రజలు కార్మికులు రద్దు అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని దీనికి ప్రజలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అమాలి సంఘం నాయకులు శ్రీనివాస్ శేఖర్ పెద్ది రవి మరిమడ్ల రమేష్ బక్కయ్య తిరుపతి కనకరాజు అశోక్ కనుకయ్య తదితరులు పాల్గొన్నారు

# పది ఫలితాల్లో ఘన విజయం సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ సుమంత్**

గంగాధర.. ప్రభాత వార్త:

ఈ సంవత్సరం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అధిక శాతం పాస్ రేట్‌తో కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు పోటీనిచ్చే స్థాయిలో విజయాన్ని నమోదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగంపై తీసుకున్న సంస్కరణలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పట్ల చూపిన ప్రత్యేక శ్రద్ధ ఫలితంగా ఈ విజయాన్ని సాధించగలిగారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన ఖీమనా ఊరు – మనా బడికి, ఖీఇంగ్లీష్ మీడియం పరిచయంఖీ, వంటి పథకాలు విద్యార్థుల విద్యా నాణ్యతను మెరుగుపరిచాయి. నూతనంగా నియమించిన మెరిట్ ఉన్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు వంటి ఆధునికీకరణ చర్యలు విద్యార్థులపై సానుకూల ప్రభావం చూపాయి. ఇటీవల విడుదలైన ఫలితాల ప్రకారం, ప్రభుత్వ పాఠశాలల పాస్ శాతం గతేడాది కంటే 1. 47శాతం పెరిగింది. కొన్ని జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్ర స్థాయిలో మొదటి పదిలో నిలిచాయి. పలు పాఠశాలల విద్యార్థులు 550 పైన సాధించి, తమ ప్రతిభను చాటారు. ఇది కేవలం విద్యార్థుల విజయం మాత్రమే కాకుండా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు ప్రభుత్వం కలిసికట్టుగా పనిచేస్తే ఎలాంటి విజయానికైనా నాంది అని మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యకు ప్రత్యామ్నాయంగా నిలబడగలుగుతున్నాయి. ఇది ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకమైన ముందడుగు" అని విద్యార్థుల ఈ విజయాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం వారిని మెచ్చి అభినందించిందని . రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల స్థాయిని మరింతగా పెంచడానికి చర్యలు కొనసాగు తాయని ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్ (దిలీప్ )తెలిపారు.

# మల్యాల లో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

మల్యాల, ప్రభాతవార్త:



భారత దేశవ్యాప్తంగా కులగణనకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రధాని మోడీ చిత్రపటానికి గురువారం మల్యాల మండలం కేంద్రంలో బిజెపి శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు , జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు, కార్యక్రమంలో బీజేపీ మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం,జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. నాయకులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. బొట్ల ప్రసాద్. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. బుడిగె సురేష్. రమ. కొను శ్రీనివాస్. రాజ్ కుమార్. చిన్న మల్లేశం. నీలం రవి. రుత్త కిషన్. బొమ్మిన పరమేష్. గుండేటి గంగారం. గంగిశెట్టి రాజేశం. పొన్నగంటి రవి. సంఘ శంకర్. సునాకుల శ్రీనివాస్. హరీష్. ఉప్పుల సంతోష్ పాల్గొన్నారు

## తక్కలపల్లిలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్

మల్యాల,ప్రభాతవార్త:

మల్యాల మండలం తక్కలపల్లిలోని జెడ్పి హైస్కూల్లో యంగ్ ఇండియా ఉచిత సమ్మర్ క్యాంప్ ని గురువారం మల్యాల మండల విద్యాధికారి విజయసింహారావు ప్రారంభించారు, ఈ నెల ఒకటి నుండి 15 వరకు జరిగే ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు క్రీడలు, యోగ, డాన్స్ తోపాటు మ్యాథమెటిక్స్ సైన్స్ ఇంగ్లీషు గ్రామర్ ఉచితంగా శిక్షణ అందజేయడం జరుగుతుందన్నారు, ఉదయం ఏడు నుండి 10 గంటల వరకు మాత్రమే నిర్వహించే ఈ సమ్మర్ క్యాంప్ లో 100 మంది విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు, కార్యక్రమంలో నాగభూషణం, అంజయ్య, గౌతమి, సాగర్, మమత, గౌతమి, రాకేష్, భాగ్యలక్ష్మి తోపాటు సిఆర్పిలు, వాలంటీర్లు పాల్గొన్నారు

# మల్యాల పోలీసులను ప్రశంసించిన జగిత్యాల జిల్లా ఎస్పీ

మల్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం నిర్వహించిన క్రైమ్ మీటింగ్ అనంతరం కొండగట్టు లో గత నెలలో జరిగిన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల విజయవంతం కు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను మల్యాల సిఐ నీలం రవి, మల్యాల ఎస్ఐ ఏ నరేష్ కుమార్‌లను ప్రశంసించారు. అంతేకాకుండా మల్యాల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, భాస్కర్ కానిస్టేబుళ్లు నరేష్ కుమార్, మధుసూదన్ రెడ్డి, తిరుపతి మహిళా కానిస్టేబుళ్లు లత, జ్యోతి హోంగార్డులు నర్సింగ్, సంపత్ లను కూడా ప్రశంసిస్తూ ఈ మేరకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో జరిగిన కార్యక్రమంలో రసంస్థాపత్రాలను ఎస్పీ అందజేశారు.

# సమ్మర్ క్యాంపులు ప్రారంభం

ప్రభాతవార్త ఎలిగేడు:

పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, డీఈవో పర్యవేక్షణలో గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల లో సమ్మర్ కోచింగ్ క్యాంపు లను ఎంఈఓ నరేంద్ర చారి కాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్ రావుల ప్రారంభించారు ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో 156 మంది విద్యార్థినీ విద్యార్థులు సమ్మర్ కోచింగ్ లో పాల్గొన్నారు తెలిపారు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 15 మంది వాలంటీర్లు కు ఫర్నిచర్ అందజేశారు మౌలిక భాష మెయింటింగ్ అండ్ డ్రైవింగ్ గణితం భాష పై పట్టు నేర్పించడం జరుగుతుందన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను సమ్మర్ క్యాంపు పంపించాలని కోరారు ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు



చొప్పదండి వార్త

# మల్యాలలో ఘనంగా మేడే ఉత్సవాలు

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండల కేంద్రంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా స్థానిక బ్లాక్ చౌరస్తాలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి వేడుకలను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కొక్కులరఘుబాబు, లాల్ మహమ్మద్, మిట్టపల్లి దశరథం, రామచంద్రం, ఆనందం, అర్జున్, హనుమాన్లు, జయశ్రీ ,నీరజ రాజవ, రాధ, పాల్గొనగా, అంగడి బజార్ వద్ద జరిగిన కార్యక్రమంలో కో రేపు మల్లేశం, రవి, అంగన్వాడి టీచర్లు కటకం రజిత, శోభారాణి, మధుమతి, గంగాభవాని, మమత, పద్మ, శారద, లక్ష్మి మ, విజయ, రత్నకుమారి, కవిత, బాబాయి తదితరులు పాల్గొన్నారు

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలం ముత్యంపేట లో గురువారం పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఫామ్ ఆయిల్ సాగు ప్రాముఖ్యత, సాగు వివరములతో పాటు లాభాల గురించి రైతులకు వివరించారు, ఎకరానికి రూ, 1140 చొప్పున డిడి కట్టి పామాయిల్ రైతుగా నమోదు చేసుకోవాలన్నారు, తొలకరి వర్షాలు ప్రారంభం జూన్ మాసంలో మొక్కలు నాటుకోవాలని. డ్రిప్ పరికరాలకు 90 శాతం సబ్సిడీ అందజేయడం జరుగుతుందన్నారు, వడగల్ల వాన, కోతుల బెడద, గాలి దుమారం, అకాల వర్షాల వంటి ఇబ్బంది లేని పంట పామాయిల్ మాత్రమేనని వివరించారు. ప్రస్తుతం టన్నుకు ఇరవై ఒక్క వేలు మద్దతు ధరతో పది నుంచి 12 టన్నుల దిగుబడితో ఎకరానికి నికరముగా లక్ష యాభై వేల నుంచి రెండు లక్షల వరకు గిట్టుబాటు కలదని పండించిన ప్రతి గెల కొనుగోలు బాధ్యత ప్రభుత్వానిదేనని, అలాగే పంట అమ్మిన నా వారంలోపు రైతు బ్యాంకు ఖాతాలో డబ్బు జమ చేయడం జరుగుతుందని రైతులు ఫామ్ ఆయిల్ సాగు పై దృష్టి సారించాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే చంద్ర దీపక్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ కారుణ్యా కుమార్, లోహియా ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధి నిమ్మ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలంలో గ్రామపంచాయితీ సిబ్బంది, హమాలీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో కార్మికులు పాల్గొని జెండాలను ఆవిష్కరించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్మిక హక్కుల కోసం మనందరం సమిష్టితో పోరాటం చేసి మనకు రావలసిన హక్కులను సాదించుకోవాలని పిలుపునిచ్చారు.

## నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ సీనియర్ మంత్రివర్యులు గొడిసెల రాజేశం గౌడ్ వాసాల వెంకటేశ్వర్లు వారి కుమార్తె కొడుకు నామకరణ మహోత్సవంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి ఛైర్మెన్ తులా ఉమా గారు మాజీ జెడ్పిటిసి జితేందర్రావు మాజీ కౌన్సిలర్ నాగుల కిషన్ గౌడ్ అయిలేని శాంతపు రావు. మాజీ సర్పంచ్. రాజారామ్. పడలశ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

# దేశంలో కుల గణన చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

**వేములవాడ రూరల్**
**మండల బిజెపి అధ్యక్షులు పరమేష్**
వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం కేంద్ర ప్రభుత్వం దేశంలో జనగణనతో పాటు కుల గణన కూడా చేస్తామని తెలిపిన సందర్భంగా వేములవాడ రూరల్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి దేశంలో జన గణన చేస్తూ కులగనన కూడా చేయడానికి నిర్ణయం తీసుకున్నారనీ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం బీసీ కులగనణ మాత్రమే చేసి అందులోనూ మైనారిటీలను బీసీలుగా చేర్చడం చాలా దుర్మార్గకరమైన చర్య దీని ద్వారా బీసీలకు ఎంతగానో అన్యాయం జరుగుతుందని అన్నారు. దేశంలోని బడుగు బలహీనతల వర్గాల అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో రూరల్ మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్, మాజీ ఎంపీపీ బండ మల్లేశం ,సీనియర్ నాయకులు రవి కిషోర్ ,కిషన్ రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**ఎస్ఐ సిరిసిల్ల అశోక్**
రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలోనివేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సిరిసిల్ల అశోక్ అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర క్రీడా వారి సౌజన్యంతో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ క్రికెట్ శిబిరానికి ఎస్ఐ సిరిసిల్ల అశోక్, ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు వేసవి కాలంలో నెలరోజులపాటు నిర్వహించే క్రికెట్ శిక్షణను రుద్రంగి మండల క్రీడాకారులు అక్కెనపల్లి దేవా కోచ్ ఇచ్చే సలహాలు, సూచనలు పాటించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. శిక్షణతో పాటు క్రీడాకారులు స్పోర్ట్స్ మెన్ స్పిరి ట్‌తో నెలరోజుల పాటు ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా వ్యాయం చేసి ఫిట్‌నెస్‌ను పెంచుకోవాలన్నారు. ప్రతి క్రీడాకారుడు ఆల్‌రౌండ్ ప్రతిభతో రాణిస్తే మంచి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ



కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గంగం మహేష్, నాయకులు తర్రె మనోహర్, బైర గంగమల్లయ్య, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, తర్రె లింగం, చెప్యాల గణేష్, దయ్యాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బండారి శ్రీహరి గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం ..బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ ‌ నరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ డైరక్టర్ హరిచరణ్ రావు,మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, సీనియర్ నాయకులు బాబు, రవిచందర్ రావు, వెంకట్ రమణ, మెరుగు శ్రీనివాస్, ఎర్రం రవి, సందీప్ రెడ్డి, నరసింహ రెడ్డి, ఎర్రం ముత్తయ్య, విష్ణుకిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**బీజేపీ శ్రేణుల సంబరాలు**
వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్..కార్యక్రమానికి ముందు అంబేద్కర్ విగ్రహ కు పూలమాల వేసి వారి రాజ్యాంగ స్ఫూర్తి తోనే దేశంలోని జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సి సి పి ఎ) సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరిపారు. ప్రధాన మంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ, కేంద్ర నిర్ణయాన్ని హర్షించారు. ఇది సామాజిక న్యాయం దిశగా ముందడుగుఅని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడు తుందంటూ నేతలు తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతిఒక్కరివూ సమాన భాగస్వామ్యం ఉండాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దృక్పథానికి ఇది ప్రతిబింబమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, గుడిసె మనోజ్,, అన్నం



నర్సయ్య,మహంకాళీ శ్రీను, గంటి కనకయ్య,బిళ్ళ కృష్ణహరి, జవ్వాజి శేఖర్నామాల శేఖర్, కోరేపు నరేష్ రేగు ల శ్రీకాంత్, గడ్డమిది శ్రీనివాస్, మెరుగు లక్ష్మణ్,, వివేక్ రెడ్డి, నేరెళ్ళ సాయి,, మంత్రి రమేష్,, పొత్తూరి వెంకటేశ్ రఘుపతి,, హరీష్ గౌడ్,, యశ్వంత్,, బుర్ర మనీష్, తడుక రాజు పట్టణ కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# బండపల్లి ప్రభుత్వ పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత

**అధిక మార్కులు సాధించిన విద్యార్థికి పంచాయతీ కార్యదర్శి 5000 పారితోషకం అందజేత**
చందుర్తి మే 1 ప్రభాతవార్త:




చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు, గ్రామానికి చెందిన నిదానపు మాధురి 522 మార్కులు సాధించడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు 5000 రూపాయల చెక్కును విద్యార్థినికి అందజేశారు, ప్రభుత్వ పాఠశాలలో చదివి అధికమార్కుల సాధించిన విద్యార్థిని మాధురిని గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనందరెడ్డి, ఉపాధ్యాయులు భూపతి, మహేష్, శ్రీధర్ రావు, రామచంద్రం, కమలాకర్, శైలజ, పద్మ నాయకులు ఏనుగుల లచ్చిరెడ్డి, కటకం మల్లేశం, చింతలపల్లి మునీందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

# హమాలీ కార్మికులకు సత్కారం

కొనరావుపేట, ప్రభాతవార్త.



ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కొనరావుపేట మండలంలోని జై సేవాలాల్ తండాలో హమాలీ కార్మికులను లంబాడీ ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జి బానోతు నరేష్ నాయక్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే అంటే ఫాదర్స్ డే, మదర్స్ డేలా మారిపోయిందని, ఎంతో మంది ప్రాణాలు అర్పిస్తే గానీ 8గంటల పని దినాలు అమలులోకి రాలేదని, ఈ సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వం రోజుకు 8 నుంచి 10 పని గంటలు పెంచే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ సెక్టార్‌లో కూడా శ్రమదోపిడీ బాగా జరుగుతుందని అన్నారు. కార్మిక వర్గం హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక మీడియా ఇన్‌ఛార్జి రాజు నాయక్, మండల కో ఆర్డినేటర్ ప్రకాష్ నాయక్, గంగాధర్, గిరిజన నాయకులు, హమాలీ కార్మికులు తదితరులున్నారు.

# వేములవాడలో ఘనంగా మేడే వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.




సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్, పులి రాంబాబు, పీర్ మహమ్మద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, టిఆర్ఎస్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సెలర్ సిరిగి రామచంద్రం, బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు తోట రాజు, మైలారం రాము, దూలం భూమేష్, నీలం గురవయ్య హజరాయ్యరు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ జెండా ఎగురవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ మున్సిపల్ అధ్యక్షులు వావిలాల లక్ష్మి, కార్యదర్శి దుబారా లచ్చయ్య, ఉపాధ్యక్షులు సావనపల్లి శ్రీను, గుడిసె మల్లేశం, పెంట శంకర్, సిహెచ్.శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు

చందుర్తి మే 1 ప్రభాతవార్త:



మేడే దినోత్సవ వేడుకలు చందుర్తి మండలంలో గురువారం ఘనంగా జరిగాయి, బండపల్లి గ్రామంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య జెండాను ఎగరవేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలన్నారు, కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు, చందుర్తి మండల కేంద్రంలో మేడే ఉత్సవాల్లో మాజీ కో ఆప్షన్ సభ్యులు సభ్యులు బత్తుల కమలాకర్ పాల్గొన్నారు, మిగతా గ్రామాల్లో కూడా మేడే ఉత్సవాలను కార్మికులు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం మల్లేశం నాయకులు ఏనుగుల లచ్చిరెడ్డి, కొండా లక్ష్మణ్, ఎండి, అజీమ్,మల్యాల గంగ నర్సయ్య, అంబాల శ్రీకాంత్, మునిందర్ రెడ్డి, కుమ్మరి చిరంజీవి, డాక్టర్ సత్తన్న, ఆశయ్య, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌ను ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని రూరల్, ప్రభాతవార్త:



మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను మంథని శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గురువారం ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులతో పాటు 50 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ



స్తంభమైన మీడియా విలువలతో కూడుకున్నదని అన్నారు. పాత్రికేయులు తమ వార్తలు సేకరణలో ఎంతో శ్రమిస్తారని అన్నారు. ఎలాంటి వివక్షలకు పావు లేకుండా పాత్రికేయులంతా కలిసిమెలిసి పనిచేయాలని కోరారు. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్లస్థలాలు అందజేశామని గుర్తు చేశారు. పాత్రికేయులకు సంక్షేమ పథకాల అమలు కోసం తప్పకుండా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి మేమెంటో అందజేయడం జరిగింది. అదేవిధంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోతుకూరి శ్రీనివాసు కు పూలదండ వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న పెద్ద పత్రికలు అనే తారతమ్యం లేకుండా సీనియర్ జూనియర్ అనే వివక్ష లేకుండా అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని అన్నారు. మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ గురించి కొందరు దుష్ప్రచారం చేస్తూ హేళనగా మాట్లాడడం మానుకోవాలని హితో పలికారు. తమ ప్రెస్ క్లబ్ పై, తమ సభ్యులపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ఇప్పటికైనా జ్ఞానోదయం కలగాలని అన్నారు. పాత్రికేయులకు చిన్న, పెద్ద పత్రికల తారతమ్యం ఉండదని విలువలతో కూడిన వార్తలు రాసినప్పుడే పాత్రికేయుడు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం విజయవంతనికి కృషి చేసిన పాత్రికేయ మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని ముస్కుల నారాయణరెడ్డి నగర్ లో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ రమ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ కేంద్రా న్ని గురువారం మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు దాహార్తి తీర్చడానికి మజ్జిగను అందించడం ఎంతో శుభ పరిణామనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఐలి ప్రసాద్, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, ముస్కుల లోకేందర్ రెడ్డి, వెంకటరెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు సంతోషి, నక్క నాగేంద్ర, నీహారిక తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వైశ్య సంఘం నాయకులు

మంథని ప్రభాతవార్త:



ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో, పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నలమాచూ ప్రభాకర్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ ఎల్లంకి లింగ మూర్తి, కోశాధికారి ఎల్లంకి రాజేందర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, మంత్రి శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమురవెల్లి విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్, వాసవి మాత దేవాలయం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వచ్చే నెల ఏడో తారీఖు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబును ఆహ్వానించారు.

## బాధిత కుటుంబానికి చల్మెడ పరామర్శ

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల కేంద్రానికి చెందిన రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు పని సత్తయ్య భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, కుటుంబాన్ని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంటల సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, రాంమోహన్ రావు, సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, చంద్రయ్య గౌడ్, రమణా రెడ్డి, రత్నాకర్, శివతేజ, దండు శ్రీను, గొట్టే లక్ష్మణ్, లింబయ్య, అంజయ్య, స్వామి తదితరులున్నారు.

## అక్రమంగా వే బ్రిడ్జీలు ఏర్పాటు చేస్తే చర్యలు

- డీఎల్‌పిఓ సతీష్

ముత్తారం, ప్రభాతవార్త.




అక్రమంగా వే బ్రిడ్జీలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని మంథని డిఎల్‌పిఓ సతీష్ కుమార్ హెచ్చరించారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రధాన రహదారి పక్కన అక్రమంగా వేబ్రిడ్జీ నిర్మించారని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు వేబ్రిడ్జీ కాంటాను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వే బ్రిడ్జిపై విచారణ జరిపి కాంటాకు అనుమతులు ఉన్నాయా లేదా అని విచారణ చేసి తరువాత చర్యలు తీసుకుంటామని, పంచాయతీ కార్యదర్శికి సంబంధిత కాంటాకు సంబంధించి పేపర్లు ఇవ్వాలని ఆదేశించారు.

## డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల కార్యవర్గం ఎన్నిక

చందుర్తి మే 1 ప్రభాతవార్త:





డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం గురువారం ఎన్నికయింది, జిల్లా అధ్యక్షులుగా అవురం సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వంగ తిరుపతి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సుదీర్ఘంగా జరిగిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ 4వ వార్షిక కౌన్సిల్ సమావేశం లో డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి ఎన్నికల అధికారిగా పాల్గొని కౌన్సిల్ సభ్యులందరి ఆమోదంతో డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ప్రకటించారు. అధ్యక్షులుగా అవురం సుధాకర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి గా చందుర్తి మండలం ఎన్గల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వంగ తిరుపతి ఎన్నికయ్యారు, ఉపాధ్యకులుగా సలావుద్దీన్, సుజాత, సురేష్, కార్యదర్శులుగా విష్ణుప్రసాద్, కారంపూరి రాజేశం, చక్రపాణి, ఆడెపు గణేష్, రాష్ట్ర కౌన్సిలర్ గా రాజేశ్వర్ రావు, ఉమారాణి, బూర సదానందం, శంకర్, .దొంతుల శ్రీహరి, గుర్రం కృష్ణారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, .ఎర్రసత్య నారాయణ, గడ్డం లక్ష్మారెడ్డి, .ఆడెపు రాజేశం, నర్సయ్య, ఆడిట్ కమిటీకన్వీనర్ గా గంప రాజేందర్, రవిందర్, ఎల్లయ్య, అకడమిక్ సెల్ కన్వీనర్‌గా. కృష్ణా రెడ్డి, సభ్యులుగా ప్రేమ్ సాగర్, అరుంధతిలు ఎన్నికయ్యారు, నూతన కమిటీని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

# మంథని వార్త



## మేడే స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేస్తాం

బూడిద గణేష్

మంథని ప్రభాతవార్త:



మేడే స్ఫూర్తితో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అన్నారు. మే డే సందర్భంగా గురువారం మంథని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు గాంధీ చౌక్ లో సిఐటియు సీనియర్ నాయకులు చింతల గోవింద్ ఆర్టీసీ డిపో వద్ద ఎస్డబ్ల్యుఎఫ్ అధ్యక్షులు ఆంజనేయులు జెండావిష్కరణ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సర్కార్ మే డే స్ఫూర్తితో స్వాతంత్ర్య పోరాట పూర్తితో కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని విమర్శించారు అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, నాయకులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, మల్లేష్, అనిల్, అజయ్, రాజయ్య, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని అభినందించిన గ్రామస్తులు

రామగిరి ప్రభాతవార్త:



ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయి ర్యాంకు సాధించిన రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని పాగాల రషిత(558) ఆదర్శనగర్ 11వ వార్డు సభ్యులు మాదాసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, ప్రధానోపాధ్యాయునితో కలిసి విద్యార్థిని అభినందించి సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివినటువంటి బేగంపేట గ్రామానికి చెందిన రషిత అత్యుత్తమ మార్కులు సాధించడం మా గ్రామానికి గర్వకారణం అని అన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలని, బేగంపేట గ్రామానికి ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా సూచించారు.

## ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.




కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఈ సందర్భంగా మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా నాయకులు శ్రీ హరి, జిల్లా నాయకులు తాటిపాముల శ్రీనివాస్, మండల నాయకులు కుమ్మరి దిలీప్ కుమార్, గ్రామ నాయకులు జింక సుధాకర్, జింక రాజేందర్, కొండం దేవనర్సయ్య, కుమ్మరి రాజు, కడకుంట్ల రాజనర్సయ్య, సక్కు బాయ్, జింక రాజవ్వ, కడగుంట్ల లక్ష్మి, కడకుంట్ల జలంధర్ తదితరులున్నారు.

# రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి-ప్రభాతవార్త:

రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని నేరెళ్ల గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు అరుంగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని వరికొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని సూచించారు. 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు రూ. 2320 ధర లభిస్తుందని సాధారణ రకం ధాన్యానికి రూ. 2300 మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు షేర్ల రాజేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



సంగ నర్సింహులు, సహకార సంగం సీఈవో అయ్యోరి రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభని వెలికితీస్తా

### ఇంపాక్ట్ ట్రైనర్ సతీష్ వైద్య

ఎండపల్లి ప్రభాతవార్త:

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావు పర్యవేక్షణలో డాక్టర్ ఆదినారాయణ రెడ్డి ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షులు ,మైండ్ సెట్ ఎక్స్ పార్ట్ ఆధ్వర్యంలో ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 187 బ్యాచ్ లో విజయవంతంగా ట్రైనింగ్ ముగించుకొని అటెండెన్స్ అసైన్మెంట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సతీష్ వైద్య ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ వైద్య మాట్లాడుతూ. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చుకోవడం జరిగిందని అలాగే తాను తెలుసుకున్న, నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచేటట్లు వారు మానసికంగా ఒత్తిడికి లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేటట్లు అలాగే వారికి కావలసిన స్కిల్స్ నేర్పిస్తూ వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారు భవిష్యత్తులో ఏది సాధించాలని అనుకుంటున్నారో దానిపై చక్కటి అవగాహన



కల్పించి వారిని ఉత్తమ విద్యార్థిని విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా తన వంతు కృషి చేస్తానని సతీష్ వైద్య తెలిపారు ఈ విజయానికి సహకారం అందించినటువంటి ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను, అది గురు టీం ఆది నారాయణరెడ్డి ,రాజేశ్వరి వడ్లమని నేషనల్ ట్రెజరర్, చక్రి ప్రో రీజినల్ ప్రెసిడెంట్, కోఆర్డినేటర్స్ భవాని , మెంటర్స్ బాలమణి ,జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం

### -ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త:



ప్రతి మారుమూల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని రాములపల్లి గ్రామంలో నూతనంగా ప్రారంభమైన ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. జగిత్యాల నుండి రాములపల్లి నంచర్ల దేవి కొండ వెంగళాయిపేట గ్రామం నుండి మండల కేంద్రానికి ప్రతిరోజు రెండు ట్రిప్పులు ఈ బస్సు నడుస్తుందని దీనిని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, నందగిరి సింగల్ విండో చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, నాయకులు ఓరుగుల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, చెట్ల కిషన్, కుంచె రాజేందర్, అమీర్ శెట్టి లక్ష్మీనారాయణ, ఇస్లావత్ రవి నాయక్, కొత్త శ్రీనివాస్, దీకొండ మహేందర్ , తౌటు తిరుపతి, కట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో కార్మిక దినోత్సవ వేడుకలు

ధర్మపురి ప్రభాతవార్త:



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ధర్మపురి మండల కేంద్రంలో మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులు గురువారం కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు జెండాను ఆవిష్కరించి పరస్పరం కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లిస్తున్నట్లుగా ప్రతి నెల మొదటి రోజే వేతనాలు చెల్లించాలని, అలాగే ప్రతి కార్మికుడికి రూ. 26 వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముదుగం రాజలింగు, కార్మిక సంఘం మున్సిపల్ అధ్యక్షుడు బదుగు లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెగడపల్లి ఘనంగా మే డే ఉత్సవాలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా పెగడపల్లి మండల కేంద్రంతో పాటు కీచులాటపల్లి, ఎల్లాపూర్ రాజారాం పల్లి గ్రామాలలో గురువారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఏఐటిసి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లారపు నర్సయ్య, ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాచర్ల సురేష్, నాయకులు బొమ్మెన శంకర్, బొమ్మన బాబు, సిగిరి రాజ్ కుమార్ ,ఆత్మకూరి రాజేశం, మేక చంద్రయ్య ,రౌట్ల స్వామి, తోట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి ప్రభాతవార్త:

కార్మికుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కార్మికుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవన నిర్మాణ , ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరానికి తనను ఆహ్వానించడం సంతోషకరమైన విషయమని, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే వారికి కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్, సంగ నరసింహులు, చిలుముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త



# బాల్య మిత్రుని కుటుంబానికి మిత్ర బృందం చేయూత

### -63 వేల ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటిన మిత్రులు

### -2002 ఎస్సెస్సి మిత్రుల ఔదార్యం

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లగా దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలివాలని తలంచి తమతో పాటు చదువుకున్న బాల్యమిత్రునికి 2002 ఎస్సెస్సి బ్యాచ్ మిత్రులు గురువారం వారి కూతురు పేరుమీద 58 వేల రూపాయల ఎల్ఐసి ఫిక్సెడ్ బాండ్ ను, మరో 5 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేసింది మేమున్నామంటూ ఆ కుటుంబానికి బాసట గా నిలిచారు మిత్రులు ఈ సందర్భంగా మిత్రులు కోదురు పాక సతీష్, నిమ్మ దేవేందర్ లు మాట్లాడుతూ రాజేందర్ మృతి చెంది 20 రోజులు గడిచిన భౌతిక కాయం స్వగ్రామం చేరలేదని తమ మిత్రుని కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని మృత మృతదేహాన్ని తీసుకు రావడానికి స్థానిక ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం అందించాలని, మృతుని భార్యకు ప్రభుత్వ విభాగంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం అందించాలని, పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోదురుపాక సతీష్ సంకెనపల్లి నిమ్మ దేవేందర్ నిమ్మ సుమన్ వడకాపురం అశోక్ సతీష్ గంటయి రమ ,దాసరి రజిత సునీత ,విజయలక్ష్మి సత్యవతి స్రవంతి శ్రీదేవి గుండేటి మహేందర్ బూట్ల రమేష్ బూట్ల శ్రీనివాస్ సిరిపురం రాజేందర్ పోతు లక్ష్మణ్ గొల్లె ప్రశాంత్ ఎండి మైనుద్దీన్ మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్‌రెడ్డి

ఎండపల్లి, ప్రభాతవార్త:



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తా యని ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జి రెడ్డి వేసవి కాల శిక్షణ శిబిరం ప్రారంభించిన సందర్భంగా తెలిపారు, మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వాలీబాల్ అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి డివైఎస్ఓ జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో వాలీబాల్ అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాలు మే 1. నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఈ శిక్షణ శిబిరాన్ని మంజూరు చేసిన జిల్లా క్రీడా అధికారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థులు మంచి శిక్షణ తీసుకొని రానున్న రోజుల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తటిపర్తి శైలేందర్ రెడ్డి జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారంపల్లి కృష్ణారెడ్డి మారేపల్లి రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వాలీబాల్ కోచ్ బైకనీ కొమురయ్య అథ్లెటిక్స్ కోచ్ బైకని శివమణి సబ్బు సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు తప్పక పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణ అనుమతులకు సంబంధించిన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగింది. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆసుపత్రి నుండి వెలువడే బయో కెమికల్, ప్లాస్టిక్ వ్యర్థాల పట్ల నిబంధనలను పాటించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఆస్తి పన్ను, నీటి పన్ను నిర్దిష్ట సమయంలో చెల్లించాలన్నారు. నివాసయోగ్యంగా ఉన్న గృహాల్లో ఆస్పత్రులు నిర్వహిస్తున్నట్లయితే వాటిని తప్పనిసరిగా వెంటనే వాణిజ్య పరిధిలోకి మార్చుకోవాలని అన్నారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ నుంచి తప్పనిసరిగా ఎన్ఓసి పొంది ఉండాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో నిబంధనలు తప్పక పాటించాలని, ఎగ్జిట్, ఎంట్రీ కోసం వేరువేరుగా ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం నిర్వహించే ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ ఆస్పత్రికి పార్కింగ్ సౌకర్యం విధిగా ఉండాలని అన్నారు. అత్యవసరంగా పార్కింగ్ చేయాల్సి వచ్చే వాహనాలకు సెక్యూరిటీని నియమించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు ఎనమళ్ల నరేష్, హెచ్.ఇ.ఓ బాలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇటీవల ఫలితాలు పొందిన మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాల, మైనారిటీ బాలికల గురుకుల కళాశాల 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. మంథని లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించిందని, అత్యుత్తమ మార్కులు సాధించిన ఎం.అజయ్ కుమార్ 573, ఆర్ అభినవ్ 566, ఆర్.కౌశిక్ భార్గవ్ 563, పి.చందు 561, డి.శివ చరణ్ తేజ 558 మార్కులు విద్యార్థులను, ఫలితాలు రావడానికి కష్టపడ్డ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలోసాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురు (మంథని) 96శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. జె, శ్రీనివాస్ 983 మార్కులు, జే.సంతోష్ 963 అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ఫలితాలు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మంథనిలో ఉన్న బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 93శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని, మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్, మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అస్మా జబీన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తున్నాం
- రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

దేశ వ్యాప్తంగా ప్రభుత్వం కుల గణన చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్న సందర్భంలో దేశంలో ఉన్న అసమానతలు తొలగించి, కుల గణన చేయాలని సంకల్పించారని, దానికి అనుగుణంగా సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేయడం జరపడం జరిగిందని, అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపి దానిని చట్టంగా మార్చి షెడ్యూల్ నైన్‌లో చేర్చాలని కోరడమైందని, నేడు రాహుల్ గాంధీ పోరాటం, సిఎం రేవంత్ రెడ్డి ఆలోచన దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని సంకల్పిం చారని, నేడు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తున్నామని అన్నారు. కుల గణన చేయడం ద్వారా తెలంగాణ దేశానికి ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. బిసి బిడ్డగా తెలంగాణ అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ల బిల్లు పొన్నం ప్రభాకర్ ప్రవేశ పెడితే బలపరిచే అవకాశం తనకు లభించిందని అన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో కుల గణన నిర్వహించి బిసిల సంఖ్య 56.36 శాతంగా లెక్క తేల్చారని, బిసి బిడ్డలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ తాము చేసిన కుల గణనపై తప్పుడు ఆరోపణలు చేశారని, ప్రతి దాన్ని రాజకీయ కోణంలో చూడటం మానుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు పోతామని అన్నారు.




# దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ

**కుల గణనతో ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లో అభివృద్ధి**

**మాజీ మున్సిపల్ చైర్మన్ అడవాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

కులగనున్నతో ప్రతి ఒక్కరూ ఆర్థిక రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందుతారని మాజీ మున్సిపల్ చైర్మన్ అడవాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ సూచన మేరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కుల గణన చేపట్టి, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా, అసెంబ్లీ లో కుల గణన పై ఆమోదం తెలిపి దేశానికి దిక్సూచిగా మారి కేంద్రం పై ఒత్తిడి తెచ్చి, కేంద్ర ప్రభుత్వం, క్యాబినెట్ కమిటీ దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టడానికి ఆమోదం తెలపడం పై జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదేశం మేరకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో గురువారం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గార్ల చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు జగిత్యాల తాజా మాజీ చైర్ పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్ వారు మాట్లాడుతూదేశానికే రోల్ మోడల్ గా, ఆదర్శంగా తెలంగాణఅభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుంది. ఎన్నికల్లో భాగంగా దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తామని హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీ మేరకుఎస్సీ ఎబిసిడి వర్గీకరణ ఆమోదం తెలపడంజరిగింది. తెలంగాణ కుల గణన తోనే కేంద్రం దిగివచ్చింది. బిసి, ఎస్సీ ఎస్టీ అణగారిన వర్గాలకు ఎంతో మేలు కలుగుతుంది అని అన్నారు. విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో అణగారిన వర్గాలకు ఒక నమ్మకం కుల గణన ప్రాధాన్యత కలిగి ఉంది. రేవంత్ రెడ్డి కి మద్దతుగా ఉండి జగిత్యాల అభివృద్ధికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారు. బీద మధ్యతరగతి ప్రజల అభివృద్ధికి అన్ని విధాలుగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు అని అన్నారు నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, జగిత్యాల పట్టణ అర్బన్ రూరల్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరగకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మెట్పల్లి మండలం కొండ్రికర్ల, వేంపేట, మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామాల్లో పాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం తేమ శాతం చూడాలని సిబ్బందిని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించాలని అన్నారు. అలాగే ట్యాబ్ డేటా ఎంట్రీ నమోదు తో పాటు, ప్రతిరోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి, ఎంత ధాన్యం వస్తుంది, ఒక్కో లారీలో ఎన్ని బస్తాలు తరలిస్తారు, తదితర వివరాలు నిరంతరం నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలి అని సూచించారు. ధాన్యం సెంటర్లలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఉంచాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హమాలీలు ఉదయం, సాయంత్రం సమయాల్లో పనులు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఓ రఘువరన్, తహసీల్దార్ లు శ్రీనివాస్, వీర్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులను అభినందించ జిల్లా కలెక్టర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో 100 శాతం ఫలితాలు సాధించడం తో పాటు అత్యధిక మార్కులను సాధించిన కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులను 24 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించేలా కృషి చేసినందుకు



ప్రిన్సిపల్ ఉపాధ్యాయులను గౌరవ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ డిఇఓ రాము అభినందించారు ఈ కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఆర్.ఆశ్రితవర్మ 577, టి.అక్షి త 575, టి. దీపిక 574, బి.హర్షిణి 571, యం.కృషిక 570 మార్కులు 560 పైన మార్కులు సాధించిన విద్యార్థులు వైస్ ప్రిన్సిపల్ నాగేష్ ఉపాధ్యాయులు ప్రవీణ్ సతీష్ కిష్టయ్య వెంకటేష్ సైదుల్లా ఖాన్ ప్రేమ్ సాగర్ ఈ అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రీయ బాల స్వస్థతపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరము రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమం మీద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ పోషణ లోపాలు ఉ!!న్న పిల్లలను గుర్తించి వారికి ఎన్ఆర్సికి పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏప్రిల్ 7 నుండి నేటి వరకు 298 అంగన్ వాడీ కేంద్రాలలో 13949 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించి, ఎదుగుదల లోపాలు ఉన్న పిల్లల 169 మంది పిల్లలను, కంటి సంబంధిత సమస్యలు ఉన్న 33 మంది పిల్లలను గుర్తించి చికిత్స నిమిత్తం వివిధ ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగిందని అన్నారు. ఈసమావేశంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఆర్బిఎస్కె డాక్టర్లు, ఫార్మసిస్టులు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీ

### , స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి లకు ప్రశంసా పత్రం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



గ్రూప్1,గ్రూప్3 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి కృషి చేసిన అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ లకు ప్రసంశ పత్రాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్ పీ బిగితే మహేష్ అందజేశారు . జిల్లాలో గ్రూప్1,గ్రూప్3 2024 పరీక్షలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన నోడల్ అధికారి అధనవు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమర్థవంతంగా విధులను నిర్వహించాలని అన్నారు

## సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

వీర్నపల్లి ప్రభాత వార్త:



ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందుతుందని కాంగ్రెస్ పార్టీ వీర్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పెడతానపెల్లి చంద్రమోళి అన్నారు గురువారం రోజు వీర్నపల్లి గ్రామానికి చెందిన ధనలక్ష్మి ్మ కి మండల నాయకులతో కలసి 28500 రూపాయల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు కార్యక్రమంలో భూత శ్రీనివాస్, దేశారాజు కుమార్, దార్ల తిరుపతి, మల్లారపు లచ్చయ్య, పొత్తూరి చిన్న రాజాం, మల్లారపు దేవయ్య, సామల్ల సతీష్, గుమ్మడి రాజేశం తదితరులు ఉన్నారు

## ఘనంగా 'మే డే' వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త

ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం 'మే డే'ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు కార్మికులు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ 1886 సంవత్సరంలో మొదటిసారిగా చికాగోలో కార్మికులు రోజుకు 8 గంటలు పనికి, 8గంటలు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలకు మిగిలిన 8 గంటలు విశ్రాంతి కి కేటాయించాలని డిమాండ్ చేస్తూ మే 1వ తేదీన ప్రదర్శనలు జరిపారు అని 1923 సంవత్సరంలో చికాగో మే డే ను సంస్మరిస్తూ భారతదేశంలో మే ఒకటో తేదీన మొదటి సారిగా సింగర్ వేలు చెట్టియూర్ మే డే ను ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లోకి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పల్నాటి బాబు, ప్రధాన కార్యదర్శి లచ్చిగారి రమేష్, కార్మికులు బిక్షపతి, జిల్లా లక్ష ్మణ్, రాములు, సరూప, రాగుట్ల రాజు, రవి, రాజయ్య, పోచయ్య, దేవరాజ్, బిక్షపతి, సుధాకర్, నరేష్, అశోక్, రాజు, అంజయ్య, నర్సింహులు, శ్రీను, వెంకట్,బాలరాజు, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఫలించిన బీసీల పోరాటం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

భారతదేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు తెలిపారు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో గురువారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేణి మల్లేష్ యాదవ్ మరియు ఇతర బీసీ కులసంఘాల నాయకులతో కలిసి పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ ,కులగణన చేపట్టాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం సందర్భం గా బీసీ శ్రేణులతో కలిసి స్వీట్స్ పంచుకున్నారు. చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ,దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని ,బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని ,కేంద్రంలో బీసీలకు ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అనేక దశాబ్దాలుగా బీసీలుగా ఉద్యమిస్తున్నామని పర్శ హన్మాండ్లు అన్నారు,గతంలో సుప్రీంకోర్టులో మేము బీసీ కుల గణన చ్నేయ అని ఏకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఆఫిడవిట్ కూడా సమర్పించారని కానీ మా బిసి సంక్షేమ సంఘం , దేశంలోని అనేకమైన ఓ బి సి సంఘాలు, ప్రజాసంఘాల పోర్నాట, ఉద్యమాల వల్ల తలోగ్గి నెరవేరుస్తున్నారని తెలిపారు. 11 సంవత్సరాల నుండి బీసీల కొరకు ఒక్క మంచి పని కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేయలేదని ఇదే ఈ బీజేపీ చరిత్రలో ఒక చారిత్రాత్మక నిర్ణయమని బీసీలుగా మేము చెప్పుకునేందుకు ఇది ఒక



అవకాశం అని అన్నారు. ఆలస్యమైనా బీసీల చిరకాల వాంఛను ఆచరణలోకి తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేసిన పోరుబాట ధర్నా అందులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనడంతో కేంద్రం దిగివచ్చిందని పర్శ హన్మాండ్లు తెలిపారు,తెలంగాణ , బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు కుల గణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వంపై సామాజిక రిజర్వేషన్లపై 50!! రిజర్వేషన్ ఎత్తివేయాలి తెలంగాణలో 42 శాతం బీహార్లో 65 రిజర్వేషన్ కేంద్రం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు . పట్టణ అధ్యక్షుడు కమలాకర్ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్పదేవయ్య ,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడ్క కమలాకర్,ఇల్లంత కుంట తిరుపతి , బచ్చు ప్రసాద్ ,సామల తిరుపతి,కొండ విజయ్,తొట్ల మల్లేశం,తొట్ల మల్లేశం,రోహిత్ యాదవ్ ,కొండయ్య,దామోదర్ ,శ్రీనివాస్ ,నరేందర్,శ్రీధర్ తదితరు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని మోడీ చిత్రపటానికి బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశవ్యాప్తంగా కులగణనకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుందన్నారు . రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో, జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించడం జరిగిందన్నారు . కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన తప్పుల తడకగా లెక్కలు చేసి మళ్లీ లెక్కిస్తామని ప్రకటన చేసిన కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశాన్ని విస్మరించిందని , అధికారం పోయాక విమర్శలు తప్ప చేసేది ఏం లేదు అన్నారు. మోదీ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ ఎస్టీ లు ప్రతి కులస్తులు అందరూ స్వాగతిస్తున్నారు ఈ కులగణణ ఖిసమ్మిళిత వృద్ధిఖి వేగం గా పుంజుకుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబరులో జన, కులగణనను ప్రారంభించి, రెండేళ్లలో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన



రాంప్రసాద్ జిల్లా కార్యదర్శి గజ బింకర్ చందు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎనగంటి నరేష్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పండగ మాధవి, బీజేవైఎం ఉపాధ్యక్షుడు దూడం శివప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు చొప్పదండి అంజన్న, ఊరగొండ రాజు, మోర శ్రీహరి, పంపరి అర్జున్, చొప్పదండి శ్రీనివాస్, కోడం శ్రీనివాస్, ఇంజాపూరి మురళి, దుమాల శ్రీకాంత్, మహేశుని అనిల్, దూడం సురేష్, టవటం రాజలింగం, నాగుల శ్రీనివాస్, చొక్కి శీను, పచ్చునూరి సురేష్, వేముల సురేష్, గాలి శీను, కర్నే రేవంత్, కోడం రవి, తాటిపాముల విష్ణు, జిందం శ్రీనివాస్, వేముల పోశెట్టి, నల్లగొండ సాయిచంద్, భాగయ్య, ఆడెపు వేణుమాధవ్, చిలుక శ్రీకాంత్ కర్నె గణేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాడుదాం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం అని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ గారు పిలుపునిచ్చారు.గురువారం మేడే దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ. మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో లేబర్ అడ్డా వద్ద , రైతు బజార్ వద్ద , మున్సిపల్ ఆఫీస్ వద్ద , సివిల్ హాస్పిటల్ వద్ద , నెహ్రూ నగర్ , చంద్రంపేట , గణేష్ నగర్ , బి.వై. నగర్ ఏరియాలలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. బి.వై. నగర్ లో మేడే అమరవీరుల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించి బహిరంగ సభ నిర్వహించారు . ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ గారు హాజరై మాట్లాడుతూ మేడే అమరవీరులు సాధించిన హక్కులను నేటి కేంద్ర బిజెపి ప్రభుత్వం హరించి వేస్తుందని ఆ హక్కుల రక్షణ కోసం మే 20న జరుగు సార్వత్రిక సమ్మె లో అన్ని రంగాల కార్మికులు , కష్టజీవులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులు ఉదయం 10 గంటలకు పనికి వెళ్లి సాయంత్రం 6 గంటలకు ఇంటికి వస్తున్నారంటే నాడు మేడే కార్మికులు చిందించిన రక్తం నేనని చెప్పారు . అధికారంలో ఉన్న బిజెపి కార్మికులు పోరాడి సాధించుకుంటున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ కార్పొరేట్ దిగ్గజాలకు కార్మికుల కష్టార్జితాన్ని దోచిపెడుతున్నారని విమర్శించారు . 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ సర్కారు ఒక కలం పోటుతో రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చిందని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ వంటి కనీస



హక్కులు కూడా లేవన్నారు దుర్భర దారిద్రం అనుభవిస్తున్నారని చెప్పారు . మేడే కార్మిక దినోత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదని అది ఒక వర్గ పోరాట స్ఫూర్తి దినమని పేర్కొన్నారు. కార్మిక వర్గం ఆర్థిక పోరాటాలకే పరిమితం కాకుండా సమాజంలోకి అన్ని రకాల అంతరాలను నుండి విముక్తి చేయటానికి కృషి జరపాలన్నారు . రోజువారీగా పెరుగుతున్న ధరలు కార్మికులకు వస్తున్న చాలీచాలని జీతాలు తో కార్మిక వర్గం దుర్భర దారిద్రాన్ని అనుభవిస్తుందన్నారు .బిజెపి పాలిత రాష్ట్రం ఉత్తర ప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ సర్కార్ 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచిందన్నారు. మే 20 న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం చేస్తున్న సమ్మెతో మోడీ మెడలు వంచి కార్మిక వర్గ ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమాలలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , కార్యదర్శి కోడం రమణ , మూషం రమేష్ , అన్నల్దాస్ గణేష్ , సూరం పద్మ , మిట్టపల్లి రాజమల్లు , రాపెల్లి రమేష్ , నక్క దేవదాస్ , సిరిమల్ల సత్యం , కుమ్మరికుంట కిషన్ , గుండు రమేష్ , కుడిక్యాల కనకయ్య , బెజుగం సురేష్ , ఎక్కల్దేవి జగదీశ్ , ఉడుత రవి , బాస శ్రీధర్ , స్వర్గం శేఖర్ , సుల్తాన్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం షురూ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ప్రారంభమోతుందని మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులుతో ఎమ్మెల్యే కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరవుతారన్నారు.అనంతరం సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి ఉంటుందని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసిలు,మండల ప్రజాప్రతినిధులు,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు హాజరు కావాలని కోరారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠినచర్యలు తప్పవు

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అప్రమత్తంగా ఉండాలి**

**- ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠినచర్యలు తప్పవని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. గురువారం, జిల్లాలోని చిల్పూర్ మండలపరిధిలో, అలాగే రాజవరం గ్రామ పంచాయతీల్లో ఎంఎసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని, సంబంధిత కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కేంద్రాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలపై ఆరాతీశారు. అనంతరం రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తేమ శాతం రాగానే, కాంటాలు త్వరగా పూర్తిచేసి, వేగవంతంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఎక్కువ రోజుల వరకు కేంద్రాల్లోనే నిల్వ చేయకూడదని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోళ్ల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ఓపీఎంఎస్ లో వెంటవెంటనే వివరాలను నమోదు చేయాలని సూచించారు. అలాగే తూకంలో ఎటువంటి తేడాలు రాకుండా సరైన విధంగా నిర్వహించాలన్నారు. కేంద్రాల్లో గన్ని సంచులు, తాడిపత్రిలను అందుబాటులో ఉంచాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, తేమ శాతం, మట్టి గడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. అనంతరం స్థానిక మండలంలోని మల్కాపూర్ గ్రామ పంచాయతీలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పీహెచ్సీలో నిరుపేదలకు అందుతున్న వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ఓపీ రిజిస్టర్ లను, ఔషధాల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల వైద్య సేవల నిమిత్తం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్యులు, నర్సులు ప్రతిరోజూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి దృష్ట్యా దవాఖానాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సాధారణ ప్రసవాలను మరింతగా పెంచాలని, ఆరోగ్య కేంద్రంలో, అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా విస్తృత అవగాహన కల్పించాలని, మండల పరిధిలోగల 8ఆరోగ్య ఉపకేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని, రిజిస్టర్ లను సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి మాధవీ లత, తహసీల్దార్ సరస్వతి, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఎంపీఓ మధుసూదన్, ఎంఏఓ నజీరుద్దీన్, ఏపీఎం రమేష్, వైద్యాధికారి కుషాలి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాల్పుల విరమణ పై శాంతి మంత్రం

**సీఎం రేవంత్ రెడ్డి దగ్గరకు చేరిన పౌర హక్కుల సంఘాల నేతలు వినతి**

**ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలన్న... మంత్రి సీతక్క...**

**భద్రత బలగాలకు చిక్కని మావోయిస్టుల జాడ...**

**వడగాల్పులు,ఎండ వేడిమి కి ఉక్కిరిబిక్కిరి అవుతున్న భద్రత బలగాలు...**



*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త.*

నిషేధిత మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా పచ్చని అడవులలో నేలరాలిన ఎండిన ఆకుల సాక్షిగా సుమారు పాతికవేల మంది బలగాల బూట్ల చప్పులతో కర్రెగుట్టల ప్రాంతం భయం గోల్పుతోంది. ఆపరేషన్ కగార్ తో కర్రెగుట్టలపై మువ్వన్నెల జెండా రేపు రేపు లాడించి మావోయిస్టుల ఇలాకాలో పట్టు సాధించామని ప్రకటించాయి. కేంద్ర ప్రభుత్వ కనుసన్నలలో కొనసాగుతున్నపరేషన్ కగార్...పై పౌర హక్కుల సంఘాలు, ప్రజా సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఈ ఘటన రాజకీయంగా కూడా ప్రకంపనలురేగేలా కనబడుతోంది. తొమ్మిది రోజులుగా కర్రెగుటను జల్లెడ పట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు చిక్కలేదు. మావోయిస్టుల కొరకు భద్రత బలగాలు సాగిస్తున్న వేటపై పౌర హక్కుల సంఘాలు ముఖ్యమంత్రిని సైతం కలిశాయి. ములుగు జిల్లా, చతిస్గడ్ జిల్లా సరిహద్దుల్లో ఉన్న కర్రెగుట్ట కేంద్రంగా జరుగుతున్నాయుధ బలగాల కనుసన్నలలో సాగుతున్న నరమేధానికి అంకురార్పణ పలికిన తెలంగాణ పోలీసులు కాల్పుల విరమణ స్వచ్ఛందంగా పాటించేలా ఆదేశాలు చేయాలని పౌర హక్కుల సంఘాలు ముఖ్యమంత్రికి విన్నవించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జరుగుతున్న వరుస ఎదురుకాల్పుల పరిణామాలపై తెలంగాణాలోని ప్రజాస్వామిక శక్తులు వరుసగా స్పందించాయి. ఇందులో భాగంగానే నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ పీస్ డైలాగ్ కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ వివిధ పార్టీలతో, ముఖ్యులతో కలుస్తూ మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలన్నా మంత్రి సీతక్క చేసిన ప్రకటనతో... ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే కాల్పుల విరమణ ప్రకటన చేయాలనే డిమాండ్ ప్రజా సంఘాల నుండి వినబడుతుంది. మంత్రి సీతక్క ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రస్తావించి, సమస్య తీవ్రతను వివరించి, కాల్పుల విరమణకి సంబంధించిన అవకాశాలు మెరుగుపరచాలని పౌర హక్కుల సంఘాల నేతలు కోరుతున్నారు. అలసిన భద్రతా బలగాలు...?25 వేల మందికి పైగా కర్రెగుట్టలను జల్లెడ పట్టిన భద్రతా బలగాలు ఎండ వేడిమి, వడగాల్పులకి నీరసించి పోయినట్టు తెలుస్తోంది. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలి..మంత్రి సీతక్క..ఆపరేషన్ కగార్ ను తక్షణం నిలిపివేయాలని, ఆదివాసీల ప్రయోజనాల దృష్టిలో ఉంచుకుని ఆమె డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు. తెలంగాణ, చత్తీస్ ఘడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆమె ఆకాంక్షించారు. మధ్య భారతంలోని ఆదివాసీ ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని, అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయని, ఆదివాసీ ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయన్నారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని, బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నట్లు సీతక్క ఒక ప్రకటనలో

# కుల గణనతోనే సామాజిక న్యాయం

**బీర్ పూర్ మండల బిజెపి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం**

**బీర్ పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో గ్రామంలో బీర్పూర్ మండల బిజెపి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల తో పాటు కులగణన కూడా చేయడం స్వాగతించదగ్గదని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపడానికి స్వాగతిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ధర్మపురి అరవింద చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశంలో సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కులగణనను చేపడుతుందన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి సైతం అభివృద్ధి ఫలాలు అందినప్పుడే దేశం అన్నిరంగాలలో ప్రగతి సాధిస్తుందన్నారు. సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే సిద్ధాంతంతో నరేంద్ర మోడీ దేశ ప్రజలందరి అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల బిజెపి అధ్యక్షులు నరసయ్య, బిజెప నాయకులు ఘర్కకుర్తి రమేష్, శ్రీపతి రమేష్, ఓగుల అజయ్, మామిడిపల్లి లింగన్న, బండారి రవి, ఉయ్యాల స్వామి, భూమేష్, నగేష్, వివిధ గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అగ్రికల్చర్ కళాశాల తరలింపు ఉపసంహరించుకోవాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

మహిళా అగ్రికల్చర్ కళాశాల తరలింపును ఉపసంహరించుకోవాలనీ ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి పేర్కొన్నారు. ఈ సంధ్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి వసతి గృహంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాబి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి మాట్లాడుతూగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోతెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళ అగ్రికల్చర్ కళాశాలను జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేసింది. అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో జిల్లాలో అగ్రికల్చర్ మహిళా కళాశాల ఏర్పాటయింది. వెల్గటూరు మండలంలోని స్తంభంపల్లి వద్ద శాశ్వత భవన నిర్మాణానికి 70 ఎకరాల స్థలాన్ని సైతం గుర్తించడం జరిగింది. అప్పటివరకు తరగతులు కొనసాగించేందుకు వీలుగా, విద్యా సంవత్సరాన్ని మొదలుపెట్టేందుకు తాత్కాలిక ంగా కోరుట్లలోనీ ప్రభుత్వ భవనంలో తరగతులను ప్రారంభించి కొనసాగిస్తున్నారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న ఇక్కడికి ప్రాంత ప్రజలకు, ఇక్కడి విద్యార్థినిలు వ్యవసాయ విద్యను అభ్యసిస్తూ ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశం ఉంది. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో ఇక్కడి కళాశాలను సిద్దిపేట జిల్లాలోని బెజ్జంకి ప్రాంతానికి తరలించేందుకు సిద్ధమయింది.. దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము..ఇది మన జగిత్యాల జిల్లాకు జిల్లా అభివృద్ధికి, నిరోదకం ఈ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం అని అన్నారుఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అక్రమ్ మాలిక్ మాట్లాడుతూఈ ప్రాంతానికి మీరు అదనంగా యూనివర్సిటీ, విద్యాసంస్థలు, పరిశ్రమలను తీసుకువచ్చి నెలకొల్పల్సింది పోయి .. ఇప్పటికే ఉన్న కళాశాలను మరోచోటికి తరలించడం దుర్మార్గం.. ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి లేదంటే మరింత ఉధృత పోరాటానికి కార్యచరణ సిద్ధం చేస్తాం అన్నారు.

# సామాజిక న్యాయం కోసమే కుల గణన భారత్ సురక్ష సమితి నాయకులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించిన నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల తో పాటు కులగణన కూడా చేయడం స్వాగతించదగ్గదని భారత సురక్ష సమితి నాయకులు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కులగణనను చేపడుతుందన్నారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చెప్పిన అంత్యోదయ సిద్ధాంతా న్ని కేంద్ర ప్రభుత్వం పాటిస్తుందన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి సైతం అభివృద్ధి ఫలాలు అందినప్పుడే దేశం అన్నిరంగాలలో ప్రగతి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు పుప్పాల సత్యనారాయణ చీట్లా గంగాధర్ సింగం గంగాధర్ వేముల పోచమల్లు నారెందుల శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి బండారి మల్లికార్జున్, ఆర్ ఎస్ ఎస్ వీరన్న బొందుకురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు